మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL / 25 / A4284

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 73 | 07 శనివారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.




## మిర్చిరైతులకు మంచి రోజులు
### వరుసగా పెరుగుతున్న ధరలతో ఆనందం

02

## గ్రామసభలో స్టాళ్లను పరిశీలించిన చంద్రబాబు
### గ్రామ స్థాయి ఆర్థిక లెక్కలపై సీఎం చంద్రబాబు అసహనం



**కర్నూలు,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా 'మీ భూమి ? మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొని, రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. మిగతా 2లో

## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ
### - ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న
### - తెలంగా జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్)**

మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు.

## ప్రజలే మిమ్ములను వద్దనుకున్నారు
### ఇప్పడు న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటారా
### ప్రశాంత్ కిశోర్‌కు చీఫ్ జస్టిస్ చురకలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్)**

ప్రశాంత్ కిశోర్ కు చెందిన జన్ సురాజ్ పార్టీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గతేడాది బిహార్‌లో జరిగిన ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చురకలంటించారు. మిగతా 2లో

## గద్దర్ ఆలోచనలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది


- వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్
- న భూతో న భవిష్యత్తు అన్నట్టు నిర్వహిస్తాం
- ప్రపంచ ఫిల్మ్ ఇండస్ట్రీ హబ్ గా హైదరాబాద్
- సినిమా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన భట్టి

02




## బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్ముకుంటే
# నట్టేట ముంచుతారు

- నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం
- కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి
- అందుకే కెసిఆర్, కెటిఆర్‌లను కాపడుతున్నాడు
- కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం
- ధర్మపురి అర్వింద్‌తో జిల్లాకు ఒరిగింది శూన్యం
- మున్సిపల్ ఎన్నకల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం
- నిజామాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



**నిజామాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్)**

నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. మిగతా 2లో

## రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి
### కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్)**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల వేళ తమ ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్‌పై, ఆయన వ్యక్తిత్వం మీద రేవంత్ రెడ్డి విషం చిమ్ముతున్నాడని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి అని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద అని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్. కానీ, నేడు అధికారం చేతిలో ఉందనే అహంకారంతో, తన వైఫల్యాలను, తన ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద, ఆయన వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నాడు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అన్నారు.



## ఇస్లామబాద్‌లో ఆత్మాహుతి దాడి
### సుమారు 25మంది దుర్మరణం

**ఇస్లామాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్)**

పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో భారీ పేలుడు సంభవించింది. షెహజాద్ టౌన్ ఏరియా టేర్లాయి ఇమామ్ బారగాహ్ వద్ద జరిగిన ఈ పేలుడులో సుమారు 25మంది మరణించగా.. 80 మందికి పైగా గాయపడినట్టు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు చెబుతున్నారు. ఇది ఆత్మాహుతి బాంబర్ దాడిగా అనుమానిస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే పెద్దఎత్తున భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని తక్షణ సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు తరలిస్తున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నాడు ప్రార్థనల అనంతరం ఈ ఆత్మాహుతి దాడి జరిగినట్టు చెబుతున్నారు. ఇది బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పనిగా అనుమానిస్తున్నారు. దాడి నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో అత్యవసర పరిస్థితిని అధికారులు ప్రకటించారు. గత మూడు నెలల్లో ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడులు జరగడం ఇది రెండోసారి. గతేడాది నవంబర్‌లో ఇస్లామాబాద్ జిల్లా జ్యుడిషియల్ కాంప్లెక్స్ వద్ద జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మరణించగా.. 27 మంది గాయపడ్డారు.





## వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా బడ్జెట్
### బడ్జెట్‌పై ఏర్పాటైన కార్యక్రమంలో ప్రహ్లాద్ జోషి

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్)**

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2047వరకు వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా ఉందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.. తాజాగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రపంచంలోనే భారత్ ను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మోడీ కృషి చేస్తున్నారని చెప్పారు. మిగతా 2లో

## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం
### పన్నుల్లో ప్రజలకు వెసలుబాటు కల్పిస్తాం
### కోతులు, కుక్కల బెడదను నివారిస్తాం
### మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు రామ్



**హైదరాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. మిగతా 2లో

# ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విస్తృత ఇంటింటి ప్రచారం

## 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గడ్డం శ్రీశైలం, 14వ వార్డు అభ్యర్థి గడ్డం బాలమణి శ్రీశైలం.

**పాటన్ చెరు/ (నేషనలిస్ట్ వాయిస్)**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఇంటింటి ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గడ్డం శ్రీశైలం, 14వ వార్డు అభ్యర్థి గడ్డం బాలమణి శ్రీశైలం నాయకత్వంలో కాలనీల్లో తిరుగుతూ ప్రజలను కలుసుకుని కాంగ్రెస్ పార్టీకి మద్దతు కోరారు.గత అభివృద్ధి పనులు గుర్తు చేస్తూ ప్రచారం ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ పార్టీ పాలన సమయంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి సర్పంచ్‌గా పనిచేసినప్పుడు అనేక అభివృద్ధి పనులను విజయవంతంగా చేపట్టామని గుర్తు చేశారు.11 స్థానాల్లో విజయం, చైర్మన్ పదవి లక్ష్యం ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో, ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 11 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి చైర్మన్ పదవిని కైవసం చేసుకుంటే మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందంజలో నిలుపుతామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, త్రాగునీరు, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసంతో ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

**విశ్లేషణ**

ఈ ప్రచారం కాంగ్రెస్ పార్టీ బలమైన గ్రౌండ్‌లెవెల్ వ్యూహాన్ని తెలుపుతోంది. గడ్డం శ్రీశైలం జంటల నాయకత్వం, గత సర్పంచ్ అనుభవాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. రాష్ట్ర స్థాయి అధికారాన్ని ఉపయోగించి మౌలిక సదుపాయాలు హామీ చేయడం ఓటర్లను ఆకర్షించే కీలక ఆయుధం. పెద్ద సంఖ్యలో కార్యకర్తల పాల్గొనడం పార్టీ ఐక్యతను, ప్రజా మద్దతును సూచిస్తోంది. బీఆర్ఎస్‌పై పోలీస్ పాలన ఆరోపణలు చేసి కాంగ్రెస్ పాలనను పోల్చడం ఎన్నికల్లో ప్రత్యేకత ఇస్తుంది. మొత్తంగా, 11 స్థానాల లక్ష్యం రావాల్సిన విజయ అవకాశాలను పెంచుతున్నట్లు కనిపిస్తోంది.







మొదటిపేజీ తరువాయి

# గద్దర్ ఆలోచనలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్)**

వచ్చే ఉగాది రోజున గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించాలని ప్రపంచ ఫిలిం ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ వైపు తిరిగి చూసేలా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్ లో గద్దర్ ఫిలిం అవార్డుల సందర్భంగా సినిమాల స్క్రీనింగ్ ప్రక్రియ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కలలను ఉపయోగించి, ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు గద్దర్ అని ఆయన సేవలను డిప్యూటీ సీఎం కొనియాడారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఆయన పేరిట సినిమా అవార్డులను ప్రారంభించింది ఇది రెండవ సంవత్సరం అని వివరించారు. వచ్చే ఉగాది పర్వదినం రోజు ఘనంగా గద్దర్ ఫిలిం అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా బడ్జెట్

ఏఐ జనరేషన్ నడుస్తున్న పరిస్థితుల్లో కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నామని స్పష్టం చేశారు.. స్వాతంత్ర్యం సిద్ధించాక కాంగ్రెస్ సుదీర్ఘ కాలం దేశాన్ని పరిపాలించింది.. ప్రపంచంలోనే భారత్ మూడోవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు.. ఇది భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశిరచుకుని రూపొందించిన బడ్జెట్ అని.. ఇందులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేశామని చెప్పారు.. కొంత మంది వ్యక్తులు బడ్జెట్ ను విమర్శిస్తున్నారని.. తెలంగాణకు ఏమి ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు.. 5 వేల కిలో మీటర్ల జాతీయ రహదారులు ఇచ్చామని చెప్పారు..పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు నిధులతో పాటు గ్రాంట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.. ఆత్మ నిర్భర భారత్ కింద తెలంగాణలోని 42 రైల్వే స్టేషన్లు ఆధునికీకరించాం.. ఏడు హై స్పీడ్ రైల్ కారిడార్లలో.. మూడు హైదరాబాద్ కే కేంద్రం ఇచ్చింది.. కొన్ని పార్టీల నాయకులు తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. తెలంగాణ ప్రజల పట్ల మోడీకి ప్రేమ ఉంది.. మోడీపైన తెలంగాణ ప్రజలకు ప్రేమ ఉంది.. వీబీ జీ రామ్ జీ వల్ల ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేశారని తప్పుడు ప్రచారం చేశారు.. వీబీ జీ రామ్ జీకి బ్జడెట్లో గతం కంటే ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందని కేంద్ర మంత్రి వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

# మిర్చిరైతులకు మంచి రోజులు వరుసగా పెరుగుతున్న ధరలతో ఆనందం

**వరంగల్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్)**

మిర్చి రైతులకు చాలాకాలం తరవాత మంచిరోజులు వచ్చాయి. పంటలకు గణనీయంగా ధరలు పలుకుతున్నాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు ఘాటెక్కుతున్నాయి. గత రికార్డులను బ్రేక్ చేస్తూ వండర్‌హాట్ రకం మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.38వేల ధర పలికి రికార్డు సృష్టించింది. ఏనుమాముల మార్కెట్‌కు మిర్చి రాబడులు గణనీయంగా తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కాగా, బుధవారం వండర్‌హాట్ మిర్చి రూ.37,100 ధర పలికి ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ఒక్క రోజు వ్యవధిలోనే రూ.900 పెరిగి రూ.38వేలు పలకడం విశేషం. వరుసగా రెండు రోజుల నుంచి మిర్చి ధరలు రికార్డు స్థాయికి చేరుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వండర్‌హాట్, 341 రకాలను సాగు చేసిన రైతులకు మంచి లాభాలు వస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే యూఎస్ 341 రకం మిర్చికి రూ. 26,700, దీపిక రకం మిర్చికి రూ.27వేలు, తేజ రకం మిర్చికి రూ.19,500, పత్తికి రూ.7,630, మినుములకు రూ.8,602, పెసర్లకు రూ.8,352 గరిష్ఠంగా ధరలు పలికాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పత్తి ధర స్వల్పంగా తగ్గింది. బుధవారం రూ.7,700 ఉండగా ఒక్క రోజులో క్వింటాల్‌కు రూ.70 తగ్గి రూ.7,630కి పడిపోయింది. దీంతో ధరలో స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది.

మొదటిపేజీ తరువాయి

# ప్రజలే మిమ్ములను వద్దనుకున్నారు

ఇప్పుడు ఈ న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 238 స్థానాల్లో పోటీకి దిగిన ప్రశాంత్ కిశోర్ పార్టీ.. ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గెలిచిన కూటమి సభ్యులు ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి.. ఒక్కో మహిళకు రూ.10వేలు పంపిణీ చేశారని జన్ సురాజ్ పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ క్రమంలో కూటమి గెలుపు చెల్లదని ప్రకటించాలని ఆ పార్టీ కోరింది. అయితే జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. 'మేము ఇలాంటి నోటీసులు జారీ చేయలేం. ఎన్నికల్లో ఓడిపోయారు కాబట్టి.. మొత్తం ఫలితాన్ని పక్కన పెట్టాలని మీరు కోరుతున్నారు. ఇలాంటి అంశాలపై రాజకీయ పార్టీలు కాకుండా.. సామాన్యులు కోర్టుకు రావడాన్ని మేం స్వాగతిస్తాం. ఒకవేళ.. మీ పార్టీ అధికారంలోకి వచ్చినా మీరూ అదే చేస్తారు' అని వ్యాఖ్యానించారు. ఇంకా ఏమైనా ఫిర్యాదులు ఉంటే బిహార్ హైకోర్టును ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది.

మొదటిపేజీ తరువాయి

# గ్రామసభలో స్టాళ్లను పరిశీలించిన చంద్రబాబు

ఈ కార్యక్రమం రైతుల్లో హర్షాతిరేకాలను కలిగించింది. గ్రామసభా ప్రాంగణంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులు, గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ హక్కులు, భూ రికార్డుల తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయి ఆర్థిక లెక్కలపై సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. 'తలసరి ఆదాయం వివరాలన్నీ ముందుగానే నేను చదువుకొని వచ్చాను' అని పేర్కొంటూ, కాకి లెక్కలు కాకుండా కరెక్ట్ డేటా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిరికి సీఎం చంద్రబాబు స్పష్టంగా సూచించారు. అధికారులు సమగ్ర అవగాహనతో, బాధ్యతగా సమాచారం ఇవ్వాలని మార్గనిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా ఆర్థిక అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సరైన డేటా, స్పష్టమైన విశ్లేషణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. బుడగ జంగాల అంశంపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని గతంలోనే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించానని తెలిపారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాల్సి ఉందని స్పష్టం చేశారు. ఎస్సీలకు రిజర్వేషన్లు మినహా అందే అన్ని ప్రయోజనాలు బుడగ జంగాలకూ అందేలా నిన్ననే సంతకం చేశానని వెల్లడించారు. బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చేంత వరకు వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కెసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

భాజపా విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పన్నుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని.. అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు.ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు.

# భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ మహాసభల్లో పాల్గొన్న కరీంనగర్ జిల్లా వాసులు

**కరీంనగర్ (నేషనలిస్ట్ వాయిస్)**

భారతీయ మజ్దూర్ సంఘ్ అఖిల భారత సమావేశాలు ఒడిస్సా రాష్ట్రం,పవిత్ర పూరి నగరం లో ప్రారంభం అయినాయి.ఈ నెల 6,7,8 తేదీలలో జరుగన్నాయి.ఈ మహాసభలకు కేంద్రమంత్రి మనసుక్ మాండవియా ప్రారంభించారు.బ్రిక్స్ దేశాల ప్రతినిధుల సదస్సును ఒడిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి ప్రారంభించారు.కేంద్రం తెచ్చిన నాలుగు కొత్త కార్మిక చట్టాలపై ఈ సభల్లో కీలక తీర్మానాలు చేయనున్నారు.దేశవ్యాప్తంగా ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సమావేశానికి కరీంనగర్ జిల్లా నుండి దీమీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్,కరీంనగర్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సభల్లో కార్మికుల సామాజిక భద్రత,ఈఎస్ఐ, ఈపిఎఫ్,సంస్కరణల పై సమగ్రంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారు.




# విజయం వైపు అడుగులు వేస్తున్న పదమూడవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి!! సిద్ధ తిరుపతి

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-06 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల పురస్కరించుకొని పూసాలలో పదమూడవ వార్డు అభ్యర్థి సిద్ధ తిరుపతి ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని, కాంగ్రెస్ అభ్యర్థి సిద్ధ తిరుపతి ప్రజలను కోరారు.. రెండేళ్ల కాలంలోనే పట్టణంలో చాలా అభివృద్ధి జరిగిందని సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించామన్నారు. పేదలు మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేసి ప్రతి వ్యక్తికి ఆరు కేజీల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. అలాగే రెండు వందల యూనిట్ల లోపు వినియోగించే పేద బలహీన కుటుంబాలకు ఉచిత విద్యుత్ సరఫరా అందజేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. అలాగే పదమూడవ వార్డును సుందరంగా తీర్చిదిద్దుతానని ఈ ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపెడతానని స్పష్టం చేశారు. పదమూడవ వార్డ్ అభ్యర్థిగా చేతి గుర్తుకు ఓటు వేస్తే వార్డు ప్రజలకు జీవితాంతం సేవ చేసే రుణం తీర్చుకుంటానని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో చీకట్ల రాజయ్య, చొప్పరి రాజలింగం, వేగోళం కరుణాకర్, చొప్పరి వెంకటేష్, చోక్కల్ల సాయికిరణ్, మధుకర్,రాజు, కాంగ్రెస్ నాయకులు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..





# గుడిరేవ్ పాఠశాలకు జిరాక్స్ పరికరం అందించిన 2000,సం!మిలీనియం మిత్రులు

**దండేపల్లి పిబ్రవరి-06(నేషనలిస్ట్ వాయిస్)**

విద్యార్థుల ప్రగతి పెంపొందించడం కొరకు, మరియు టీచర్ సపోర్ట్ గ్రూపు విద్యార్థుల పునరాభ్యాసనం కొరకై దండేపల్లి గ్రూూ 2000 సంవత్సరం మిలీనియం మిత్రులు, మరియు ఇంటర్మీడియట్ 2022 సంవత్సరం చెందిన లక్సట్టిపేట్ కాలేజ్ మిత్రులు 30 వేలు విలువ గల జిరాక్స్ మిషన్ ను ప్రాథమిక పాఠశాల గుడిరేవుకు దండేపల్లి మండల విద్యాధికారి శ్రీ మంత్రి రాజు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మండల విద్యాధికారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతుల బలోపేతానికి కృషి చేయడం అభినందనీయమని దాతలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి బుచ్చన్న, ఉపాధ్యాయురాలు శ్యామల, సౌజన్య, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ఇప్ప సురేందర్, దాతలు మిలీనియం మిత్రులు, ఇంటర్మీడియట్ మిత్రులు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు బుక్స్ పంపిణీ

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లోశుక్రవారం ఎంఐఎం ఆధ్వర్యంలో ఉర్దూ మీడియం చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్, ఎంఐఎం మండల అధ్యక్షుడు అతిక్ చేతుల మీదుగా ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అతిక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉర్దూ భాష కనుమరుగా అవుతున్న తరుణంలో విద్యార్థులు ఉర్దూ మీడియం పాఠశాలలో చదవడం చాలా సంతోషమని ఇదే స్ఫూర్తితో ఉన్నంత చదువులు చదువుకోవాలని అన్నారు, ఇంటర్మీడియట్లో ఎంపీసీ బైపిసి సిఇసి కోర్సులు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు, ఉన్నత చదువుల కోసం మా పార్టీ తరపున ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, ఎంఐఎం మండల అధ్యక్షుడు అతిక్, ఉపాధ్యాయుల బృందం ఎంఐఎం నాయకులు షేక్ వాజిద్, తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి: ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

ఈ నెల 25 నుంచి వచ్చే నెల (మార్చి) 16 వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచి 4046 మంది, సెకండ్ ఇయర్ నుంచి 4060 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షలు ఉదయం 09.00 గంటల నుంచి 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వెల్లడించారు. విద్యార్థుల హాల్ టికెట్లు సిద్ధం అవుతున్నాయని వివరించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు వేణు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

## : జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జోనల్ ఆఫీసర్స్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఎన్నికల నియమ, నిబంధనల స్పష్టమైన అవగాహన ఉండాలని, ఎస్ఈసీ కరదీపిక వెంట ఉండాలని సూచించారు. ఎస్ఈసీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని వివరించారు. వేములవాడ మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎన్నికల సామగ్రితో వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల రోజున అన్ని ఏర్పాట్లను సరి చూసుకోవాలని సూచించారు. ఓటర్లు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకువెళ్ళి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని వెల్లడించారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకొని తీసుకువెళ్లాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధి వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.గుర్తింపు కార్డు ఉన్న పోలింగ్ ఏజెంట్స్, ఎన్నికల అధికారులు మినహా ఎవరికీ అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత సామగ్రి అంతా వేములవాడలోని సినారే కళామందిర్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి తరలించి అప్పగించాలని వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు.



# స్వేచ్ఛగా ఓటింగ్ లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం: జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి హాజరై మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు ముందురోజు, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాన్ని నిశితంగా పరిశీలించాలని, ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షించి, అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళినీ, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా, ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎన్నికల నియమావళి అమలు, తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకురావాలని సూచించారు.సమావేశంలో నోడల్ అధికారి మల్లిఖార్జున రావు, ట్రైనర్ మహేందర్ రెడ్డి, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

## : అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్.

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 06.

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు రెండవ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వర్తించే అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శిక్షణలో, శిక్షకులు అందించే వివరాలను సమగ్రంగా తెలుసుకొని ఎన్నికల్లో విధుల్లో పాల్గొనాలని అన్నారు. సిబ్బందికి సమయపాలన క్రమశిక్షణ అత్యంత కీలకమని గుర్తు చేశారు. బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించి, ఎన్నికల ప్రక్రియను మొత్తం దిగ్విజయంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఈవో భోజన్న, ఎల్డీఎం రామ్ గోపాల్, శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ పట్టణంలో ఎన్నికల మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రచారం

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్, నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 06.

ఏంటి సార్...నల్లాల నుండి వచ్చే మిషన్ భగీరథ నీరు మొత్తం మురికిగా వస్తోంది... పట్టణంలో ఎటు వెళ్లినా.... ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. ఏమిటి పరిస్థితి.... ఎందుకిలా జరుగుతోంది... అంటూ మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మిషన్ భగీరథ డిఈ తో ఆరా తీశారు... అంతటితో సంతృప్తి చెందకుండా మిషన్ భగీరథ స్టేట్ చీఫ్ కృపాకర్ రెడ్డి తో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఎన్నికల సమయంలో ఇలా చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు రాదా అని ప్రశ్నించారు? తక్షణమే స్పందించాల్సిందిగా అధికారులను ఆదేశించాలని కోరారు. నిర్మల్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలువురు కలుషితమైన తాగు నీరు వస్తుందని చెప్పడంతో మాజీ మంత్రి తక్షణమే స్పందించి ఉన్నత అధికారులతో మాట్లాడారు. కాలనీవాసుల ముందరనే సమస్యకు పరిష్కారం కనుగొనడంతో, పలువురు మాజీ మంత్రిని అభినందించారు. అనంతరం యధావిధిగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూడకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో నాయకులు ధర్మాజీ గారి రాజేందర్, సాబిర్, లింగారెడ్డి, బాపయ్య పట్టణ నాయకులు పాల్గొన్నారు.



# అక్రమ కలప వినియోగిస్తే కఠిన చర్యలు

## గుడిహత్నూర్ సెక్షన్ పరిధిలో ఇండ్లపై తనిఖీలు

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ గుడిహత్నూర్

సెక్షన్ పరిధిలోని గోపాలపూర్, పల్లి గ్రామాల్లో అటవీ అధికారులు కొత్తగా నిర్మిస్తున్న ఇండ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొత్త నిర్మాణాల్లో అక్రమ కలప వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా అటవీ అధికారి ప్రశాంత్ భాజీ రావు పాటిల్ మాట్లాడుతూ,కొత్తగా నిర్మిస్తున్న ఇండ్లకు అక్రమ కలప ఉపయోగించినట్లు గుర్తిస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, పాత ఇంటికి సంబంధించిన కర్ర (కలప) ఉన్నట్లయితే, ముందస్తుగా అటవీ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా కలపను వినియోగిస్తే చట్టపరమైన ఇబ్బందులు తప్పవని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లోఎఫ్ఆర్ఓ పుండలిక్,అటవీ సిబ్బంది ప్రశాంత్, ఇమ్రాన్, విశ్వజిత్ పాల్గొన్నారు.



# “ద్వేష రాజకీయాలు భారత్ ఐక్యతకు ముప్పు”

## : నిర్మల్ మున్సిపల్ ఎన్నికల్లో ఐక్యతగా నిలవాలని ఓవైసీ పిలుపు

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 06.



ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ ఎంఐఎంఅధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ మంగళవారం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నిరుద్యోగం, అభివృద్ధి వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించకుండా ద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ఇటువంటి విభజనాత్మక విధానాలు దేశ ఐక్యత, సమగ్రతకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయని హెచ్చరించారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్మల్‌లోని గాజులపేట డాటాగంజ్ బఖ్ష్ మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన ఓవైసీ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి గౌరవంగా జీవించే హక్కును హామీ ఇస్తుందని అన్నారు. అయితే పలు రాష్ట్రాల్లో భాష, జాతి ఆధారంగా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. గుంపుల దాడులు (మాబ్ లించింగ్) మరియు ముస్లిం యువతపై జరుగుతున్న వేధింపులను ఆయన తీవ్రంగా ఖండిస్తూ, ఇవి రాజ్యాంగ సూత్రాలు, ప్రజాస్వామ్య విలువలకు ఘోర ఉల్లంఘనలని పేర్కొన్నారు.దళితులు, ముస్లింలు, ఆదివాసీలు మరియు అన్ని అణగారిన వర్గాలను ఉద్దేశించి మాట్లాడినఎంఐఎం అధినేత, విభజన రాజకీయాలను తిరస్కరించి ఐక్యత, న్యాయం, న్యాయపాలన కోసం ఎంఐఎంకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.“ఈ మున్సిపల్ ఎన్నికలు కేవలం కౌన్సిలర్ల ఎన్నికలకే పరిమితం కావు. ఇవి సామ్రప్రదాయవాదం, ద్వేషం, అన్యాయం మరియు ప్రజావ్యతిరేక పాలనపై ప్రజల తీర్పు,” అని ఆయన స్పష్టం చేశారు.నిర్మల్‌లోని వివిధ వార్డుల్లో ఎంఐఎం19 మంది అభ్యర్థులను నిలబెట్టిందని ఓవైసీ ప్రకటించారు. ఫిబ్రవరి 11న ఓటర్లు సంపూర్ణ ఉత్సాహంతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఒక్క ఓటు శక్తిని గుర్తు చేస్తూ, రాజకీయ నిర్లక్ష్యాన్ని భవిష్యత్ తరాలు క్షమించవని హెచ్చరించారు.ప్రజలు ఐక్యంగా నిలబడి ‘గాలిపటం’ గుర్తుపై ఓటు వేసి సామ్రప్రదాయ శక్తులను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు సామ్రప్రదాయవాదాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో ఓటు వేశారని, కానీ తమను సెక్యులర్ పార్టీలుగా చెప్పుకునే పార్టీలు విభజన రాజకీయాలను సమర్థంగా ఎదుర్కోలేకపోయాయని విమర్శించారు.స్థానిక పౌర సమస్యలపై మాట్లాడుతూ, ఖురేషీ సమాజానికి సంబంధించిన ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను ప్రస్తావించారు. స్లాటర్ హౌస్ సమస్యను సమిష్టిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నిర్మల్‌లో ఈద్గాహ్ సమస్య ఇప్పటికీ పరిష్కారం కాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ భూమిలో మైనారిటీ స్టడీ సర్కిల్‌కు అధికారిక చర్యలు తీసుకోవచ్చని, కానీ ఈద్గాహ్ విషయంలో ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ సమస్య పరిష్కారానికి ఎంఐఎంకాంక్రీట్ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్‌పై కూడా ఓవైసీ తీవ్ర విమర్శలు చేశారు. సంవత్సరాల పాటు అధికారంలో ఉన్నప్పటికీ నిర్మల్‌లో అభివృద్ధి ఎందుకు జరగలేదని ప్రశ్నించారు.ఈ సభలో కార్పొరేటర్ ఆరిఫ్ రిజ్వాన్, ఎంఐఎంనిర్మల్ అధ్యక్షుడు అజీమ్ బిన్ యహ్యా, కార్యదర్శి సయ్యద్ మజర్ అహ్మద్, అభ్యర్థులు మహమ్మద్ ముజాహిద్ అలీ, రఫీ అహ్మద్ ఖురేషీ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని అహ్మద్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సర్ఫరాజ్ సిద్ధిఖీ నిర్వహించారు.వేదికపై ఎంఐఎంఅభ్యర్థులు సయ్యద్ అబ్రార్-ఉల్-హసన్, మహమ్మద్ ఇఫ్తిఖార్ అహ్మద్, మహమ్మద్ ఫారూక్ అలీ, ఎం.ఎ. బాసిత్, తాహిర్ పటేల్, జావెద్ ఖాన్, మహమ్మద్ రాహీల్, షారూఖ్ షానో, రషీద్ జబ్రీ, లక్ష్మీ నారాయణ, సయ్యద్ ఖ్వాజా లాయిక్ అలీ, సల్మాన్ షేక్, ఎం.ఎ. కబీర్, మహమ్మద్ షోయబ్ మరియు మహమ్మద్ అఖీల్ తదితరులు హాజరయ్యారు.మున్సిపల్ ఎన్నికలకు ముందు ఎంఐఎం కార్యకర్తలు, మద్దతుదారులు వేలాదిగా తరలివచ్చి సభకు హాజరవడం గణనీయమైన ప్రజా ఉత్సాహాన్ని ప్రతిబింబించింది.

## సంపాదకీయం

# బానిస భావజాలంలో విమర్శల జోరు !

గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టిన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, డ్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మటాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశాం గురించి, ప్రపంచం గురించి తెలియదునుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్ల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యవభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్దత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం, ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు. అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో ప ఏర్లు ఉన్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్ఛీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్దమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు. ఎవరికి వారు ఏదో ఊహించుకుని ఎప్‌స్టిన్‌ను ఆకాశానికి ఎత్తడం, అతనో దేవదూతగా భావించడం దుర్మార్గం. ఒక లైంగిక వ్యభిచారి అయిన ఎప్‌స్టిన్ గురించి తెలుసుకుంటే మంచిది. ట్రంప్, బిల్ క్లింటన్ మొదలు ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రముఖుల చీకటి కోణాలను వెలుగులోకి వచ్చాయని అనుకోవడం కూడా అంతే పొరపాటు. ఇలాంటి కథనాలను వండివార్చే లెఫ్ట్ నేతలు దేశం గురించి ఆలోచిస్తే మంచిది. ముందుగా రాహుల్ పేరు ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో నిలదీస్తే మంచిది. మోడీని నిందించాలనుకుంటే పార్లమెంటులో నిలదీయండి. అతని నిర్ణయాలను తిప్పికొట్టండి. పార్లమెంటులో మాట్లాడడం చేతకాని నేతలంతా జెఫ్రీ ఎప్‌స్టీన్ అనే ఓ వ్యభిచారి కథనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అదికూడా అతను ఈ భూమ్మీద లేడు కనక వివరాలు ఇవ్వలేడు కనుక బురదజల్లడం సరికాదు.

# అర చేతిలో ప్రచారాస్త్రం

## కొత్త పుంతలు తొక్కుతున్న ఎన్నికల ప్రచారం

ఈ నెల 11 న రాష్ట్రం లో మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలు జరుగనున్నాయి మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు, ఫుల్ బిజీగా ఉన్నారు వారి కార్యకర్తలకు మొబైల్ ఫోన్ ప్రచారాస్త్రంగా మారింది. కాంగ్రెస్ బీఆర్ఎస్, బీజేపీలు స్వతంత్ర అభ్యర్థులు ఖరారు ప్రక్రియను పూర్తి చేయడంతో ఎన్నికల ప్రచారం జోరందుకున్నది. అరచేతిలో ప్రచారాస్త్రం తో పురపోరులో సామాజిక మాధ్యమాలకు ప్రాధాన్యత పెరిగింది ప్రచారంలో అభ్యర్థులు, వారి కార్యకర్తలకు మొబైల్ ఫోన్ ప్రచారాస్త్రంగా మారింది. కాంగ్రెస్ బీఆర్ఎస్, బీజేపీలు స్వతంత్రులు అభ్యర్థుల ఖరారు ప్రక్రియను పూర్తి చేయడంతో ఎన్నికల ప్రచారం జోరందుకున్నది. అభ్యర్థులు సంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా డిజిటల్ ప్రచారానికి పెద్దపీట వేస్తున్నారు. సోషల్ మీడియాను ప్రధాన ఆయుధంగా మార్చుకుని స్మార్ట్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. వాట్సాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వేదికలపై ప్రచార వీడియోలు, పోస్టర్లు, వాయిస్ మేసేజ్‌లతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తమను గెలిపిస్తే చేపట్టే అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా వీడియోలు రూపొందించి, సోషల్ మీడియా ద్వారా ఓటర్లకు చేర వేస్తున్నారు. ఇందుకోసం సాంకేతిక అవగాహన ఉన్న యువకులతో ప్రత్యేక ప్రచార బృందాలను ఏర్పాటు చేసుకున్నారు. తక్కువ ఖర్చు.. ఎక్కువ ప్రచారం..తో హైటెక్ ప్రచారం చేస్తున్నారు డిజిటల్ ప్రచారంతో ఖర్చు




తక్కువ కావడంతో పాటు, ఎక్కువ మంది ఓటర్లను చేరు కునే అవకాశం లభిస్తుండడంతో అభ్యర్థులు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. వివిధ జిల్లాలోని మునిసిపాలిటీల్లో కార్పొరేషన్ లలో అక్షరాస్యులు ఎక్కువగా ఉండటం, దాదాపు కుటుంబంలో ప్రతీ ఒక్కరికీ స్మార్ట్‌ఫోన్ ఉండటం ఎన్నికల ప్రచారానికి అనుకూలంగా మారింది. కంప్యూటర్, మొబైల్ సాయంతో రూపొందించిన సందేశాలను ఒకేసారి వేలాది మందికి పంపించే అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. అందుకోసం అభ్యర్థులు వార్డుల వారీగా ఓటర్ల వివరాలు, ఫోన్ నెంబర్లను సేకరించుకున్నారు. ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, ప్రతీ రోజు ప్రచార సందేశాలు, వీడియోలను షేర్ చేస్తున్నారు. మరికొందరు అభ్యర్థులు లైవ్ వీడియోలు, వాయిస్ కాల్‌లతో ప్రచారం కొన సాగిస్తున్నారుపెరిగిన మునిసిపాలిటీల్లో, ఒక్కో వార్డులో ముగ్గురి నుంచి ఐదుగురు వరకు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈసారి స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య గణనీయంగా పెరగడం గమనార్హం. సదరు అభ్యర్థులు ప్రచారంలో భాగంగా కుల, వృత్తి సంఘాల నాయకులు, సభ్యులతో పాటు, స్థానిక పెద్దలను కలిసి మద్దతు కూడగడుతున్నారు. కార్యకర్తలకు ఉదయం, సాయంత్రం హోటళ్లల్లో భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని వార్డుల్లో మద్యం సిట్టింగ్‌లు కూడా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఎన్నికల ప్రచారం కొత్త పుంతలు తొక్కుతుంది

# కరీంనగర్ లో చేతులెత్తేసిన కాంగ్రెస్..

## తెలిసే సీఎం రాకుండా పారిపోయారు: కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతులెత్తేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా ఈ సమాచారం రావడంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ కు రాకుండా చొప్పదండికే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఘోర ఓటమి తథ్యమని తెలిసిన కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంకు మేయర్ పదవి ఇచ్చేందుకు లోపాయికారీ ఒప్పందం చేసుకుందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కు కేంద్రం నుండి నిధులు తెచ్చి నేను అభివృద్ధి చేస్తే... మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆ నిధులు తామే తెచ్చానని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. "గంగులా నేనడుగుతున్నా... నువ్వెవరో మోదీకి తెలుసా? నీ ముఖం ఎన్నడైనా చూసిండా? బీఆర్ఎస్ అడిగితే నిధులిస్తారా? బీజేపీ అడిగితే నిధులిస్తారా? అసలు అవన్నీ కేంద్ర నిధులా కాదా?"అని అన్నారు. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం 10, 11, 55, 37, 48, 21, 22 డివిజన్ల అభ్యర్థులు డి.శంకర్, పండుగ స్వప్న, గుగ్గిళ్లపు మంజులా రమేశ్, కోడూరి ఏపీపీ చంద్ర టింకు, కర్ర పద్మ, కొండపల్లి సతీష్, బండ రమణారెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో బండి సంజయ్ చేసిన ప్రసంగం యథాతథంగా..మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఇయాళే నిద్ర లేచినట్లుంది. కేంద్ర నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేయించి, నేను బుక్ లెట్ ఇంటింటికీ పంపిస్తుంటే... వాళ్లకు భయమేసి ఇప్పుడు కరపత్రం కొట్టించి మేమే కేంద్రం నుండి నిధులు తెచ్చారని చెప్పడం సిగ్గు చేటు. నేనడుగుతున్నా... గంగులా.. నీ ముఖం మోదీకి తెలుసా? నిన్ను గుర్తుపడతారా? బీజేపీ కాకుండా బీఆర్ఎస్ అడిగితే నిధులు ఇస్తారా?... మోదీ నన్ను పిలిచి శభాష్ అని అభినందించి కరీంనగర్ కు అడిగిన నిధులు ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు కూడా కరీంనగర్ కార్పొరేషన్ కు రూ.50 కోట్ల నిధులు వచ్చి రడీగా ఉన్నయ్.నేను నిధులు తెస్తే... గంగుల కమలాకర్ మనుషులు కబ్జాలు చేయడం తప్ప చేసిందేమి లేదు. పేదోళ్ల జాగాలు కబ్జా చేయించిన 9 మంది కార్పొరేటర్లను నేనే జైల్లో వేయించా. 10వ వార్డులో ఉన్న వ్యక్తి కూడా కబ్జా చేస్తే జైలుకు పంపాలని అనుకుంటే మానవత్వంతో వదిలేయాలని



డి.శంకరన్న కోరితే వదిలేసిన. అట్లాంటి కబ్జాకోర్లను గెలవనిద్దామా అని ప్రశ్నించారు. కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పూర్తిగా చేతులెత్తేసింది. ఈ విషయం తెలియడంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ కు రాకుండా చొప్పదండిలో మీటింగ్ పెట్టి అటు నుండి అటు పారిపోయిండు. ఇగ ఇక్కడున్న కాంగ్రెస్ నేతల గురించి చెప్పాల్సిన పనే లేదు. అట్లాంటి పార్టీకి ఎందుకు ఓటేయాలి? 6 గ్యారంటీలను అమలు చేశారా? పేదలకు ఇండ్లు ఇచ్చారా? మహిళలకు రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.6 వేలు ఇచ్చారా? పొరపాటున కాంగ్రెస్ కు ఓటేస్తే ఎన్నికలైన వెంటనే ఇంటి పన్ను, నల్లాపన్ను సహా అన్ని రకాల పన్నులు పెంచి ప్రజల నడ్డి విరగ్గొడతారు. ఆఖరికి రోడ్డుపై నడవాలంటే కూడా పన్నులు బాదుతారు జాగ్రత్త అన్నారు.

# హేతుబద్ధీకరణ పేరుతో పాఠశాలల మూసివేత సరికాదు



నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

సిరిసిల్లలో మాట్లాడుతూ హేతుబద్ధీకరణ పేరుతో పాఠశాలల మూసివేత సరికాదని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో అన్నారు. రాష్ట్రంలో 20 నుండి 60 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలల సంఖ్య అధికంగా ఉన్నందున 40 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ఇద్దరు ఉపాధ్యాయులను, 60 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ముగ్గురు ఉపాధ్యాయులను కేటాయించే విధముగా హేతుబద్ధీకరణ జీవో నెంబర్ 25ను సవరించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎం ను నియమించాలన్నారు. కార్యక్రమంలో బిసిరాష్ట్ర ఉపాధ్యక్షులు వికృతి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం, జిల్లా అధ్యక్షులు పులి రాంగోపాల్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల సుధాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాటికొండ కృష్ణహరి, వనపర్తి మల్లేశం, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమి పరిరక్షించాలి

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు శివారు పల్లగుట్ట ప్రాంతంలో సుమారు రెండు ఎకరాల భూమి అన్యాక్రాంతానికి గురవుతున్నట్టుగా, దీన్ని ప్రభుత్వ రెవెన్యూ యంత్రాంగం పరిరక్షించాలని శుక్రవారం గ్రామస్తులు కోరారు.



# టెన్త్ టాపర్స్ కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు బంపర్ ఆఫర్

నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి భూపాల్ పల్లి

తెలంగాణ రాష్ట్రం లోని ప్రభుత్వ బడుల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు మరింతగా రాణించేలా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు రాష్ట్ర స్థాయిలో 2.2 కోట్ల నగదు బహుమతులు అందించనున్నట్లు వరంగల్ పోచమ్మ మైదాన్ డివిజన్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు జనరల్ మేనేజర్ పి వి లక్మన్ బ్రాంచ్ మేనేజర్ రామ కృష్ణ అన్నారు మహా ముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల సమక్షం లో గోడ పత్రికలను ఆవిష్కరించారు రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఫస్ట్ పొందిన వారికి రూ అయిదు లక్షలు రెండవ స్థాయికి మూడు లక్షలు ప్రతి జిల్లా టాప్పర్ కి రెండు లక్షలు 119 నియోజక వర్గాల్లో ప్రతి నియోజక వర్గ టాపర్కి లక్ష మరియు 612 మండలాల్లో ప్రతి మండల టాపర్ కి రూ పది వేల చొప్పున అందించనున్నట్లు వారు తెలిపారు ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలని అధిరోహించాలని బాగా చదవండి చదువుకో తెలంగాణ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో డివిజన్ మేనేజర్ వర ప్రసాద్ జూనియర్ మేనేజర్ పి దేవేందర్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్ రాజ్ కుమార్ పాఠశాల హెచ్ ఎం కే సాంబశివ రావు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



# అధికారుల నిర్లక్ష్యం వల్ల లీకేజీలు.. నీటి ఎద్దడి

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామం.. పైప్ లైన్ లీకేజీలు ఏర్పడి, తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నది. గజం లోతులో ఏర్పాటు చేయాల్సిన పైప్ లైన్, అడుగు లోతులో వేయడం వల్ల, వాహనాల రాకపోకల ఒత్తిడికి గ్రామంలో సుమారు 20 చోట్ల లీకేజీల సమస్య ఏర్పడింది. దీంతో ఈ పైప్ లైన్ పునఃనిర్మాణం చేయడము లేదా లీకేజీల మరమ్మత్తు చేయాల్సి ఉంది. ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసి, గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు చేయుత నివ్వాలని గ్రామస్తులు కోరారు. ప్రస్తుతం గ్రామ సర్పంచ్ చొరవ తీసుకొని తన పొలం బోరుబావి నుంచి తాగునీరు సరఫరా పనులు చేపట్టారు.



# సెల్‌ఫోన్ చోరీ కేసులో నిందితుడికి రెండేళ్ల జైలుశిక్ష

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

ముస్తాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో గత సెప్టెంబర్ 11న ఒక రోగి సెల్ ఫోన్ అపహరణ కేసులో మీస విష్ణు( 24)కు సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్, రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించినట్లుగా శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సమస్యలను వెంటనే పరిష్కరించండి

## కార్పొరేటర్ పుష్పానగేష్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ సాయి నగర్ కాలనీ నూతన అధ్యక్షుడు రవికిరణ్ గౌడ్ కార్యవర్గం నూతనంగా ఏర్పాటయిన సందర్భంగా గురువారం ఉ 7 గంటలకు జిహెచ్ఎంసి అన్ని విభాగ అధికారులతో కలిసి కాలనీ చిన్నపాటి సమస్యలు తెలుసుకోవడానికి బస్తీ దర్శన్ కార్యక్రమం నిర్వహించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పా నగేష్ సమస్యలను బస్తీ దర్శన్ లో కాలనీ నూతన కమిటీ తెలియచేయగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు కార్పొరేటర్ పుష్పానగేష్ వారితో లక్ష్మణ్ యాదవ్ పండరి శ్రీకాంత్ రెడ్డి వెంకేశ్వర్లు సత్యనారాయణ నారాయణ భాస్కర్ యాదవ్ జగన్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ సంతోష్ ఆర్ సత్యనారాయణ గోపాల్ రెడ్డి సత్యం జాఫర్ మల్లేష్ శ్రీనివాస్ బాబు రావు కుమ్మరి మనయ్య రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# తెలుగు హిందీ టాలెంట్ టెస్టులు.. జిల్లా స్థాయికి ఎంపికలు

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నిజామాబాద్ శాఖ ఆధ్వర్యంలో బాల్కొండ జెడ్పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన తెలుగు, హిందీ విషయాల వారీగా ప్రతిభా పరీక్షల్లో రాణించి జిల్లా స్థాయికి ఎంపిక అవగా, ఆయా విద్యార్థులను మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ అభినందించారు. విద్యార్థులు పోటీ తత్వంతో చదవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

## : ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్



సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 202628 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో 100శాతం పోలింగ్ లక్ష్యం.

## - జిల్లా కలెక్టర్ రాజార్షి షా

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :

మున్సిపల్ ఎన్నికల్లో 100 శాతం పోలింగ్ నమోదు లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లను చైతన్యపరిచేందుకు శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో 'స్వీప్' ఎన్నికల అవగాహన ప్రచార వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమని,అర్హులైన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఈ ప్రచార వాహనాలు వార్డుల వారీగా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తాయని తెలిపారు.ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.100 శాతం పోలింగ్ సాధించడమే లక్ష్యంగా స్వీప్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,ఆర్డీఓ స్రవంతి,మున్సిపల్ కమిషనర్ రాజు,స్వీప్ నోడల్ అధికారులు మనోహర్,రాజలింగం,శ్రీనివాస్,కలెక్టరేట్ ఏవో వర్ణ,తహసీల్దార్ శ్రీనివాస్ తదితర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




# ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ రామచంద్రాపురం

పటాన్చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు పురాతన దేవాలయాల జీర్ణోదారణ పనులకు సంపూర్ణ సహకారం అందిస్తూ ప్రతి ఒక్కరిలో దైవభక్తి పెంపొందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో శ్రీ మహాదేవ గణపతి పంచయతన రాజరాజేశ్వరి దేవి నవగ్రహ సమేత శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం పదవ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు హాజరయ్యారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు పుర ప్రముఖులు జైపాల్ సపాన దేవ్ నర్రా బిక్షపతి వెంకటేష్ ప్రతాప్ గౌడ్ మల్లేష్ యాదవ్ శంకర్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# పటాన్చెరు కాంగ్రెస్ కి భారీ షాక్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ రామచంద్రాపురం

మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ మాజీ ఎంపీపీలు దేవానందం యాదగిరి యాదవ్ వెంకట్ రెడ్డి దశరథ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు



సమస్యలను వెంటనే పరిష్కరించండి

కార్పొరేటర్ పుష్పానగేష్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ సాయి నగర్ కాలనీ నూతన అధ్యక్షుడు రవికిరణ్ గౌడ్ కార్యవర్గం నూతనంగా ఏర్పాటయిన సందర్భంగా గురువారం ఉ 7 గంటలకు జిహెచ్ఎంసి అన్ని విభాగ అధికారులతో కలిసి కాలనీ చిన్నపాటి సమస్యలు తెలుసుకోవడానికి బస్తీ దర్శన్ కార్యక్రమం నిర్వహించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పా నగేష్ సమస్యలను బస్తీ దర్శన్ లో కాలనీ నూతన కమిటీ తెలియచేయగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు కార్పొరేటర్ పుష్పానగేష్ వారితో లక్ష్మణ్ యాదవ్ పండరి శ్రీకాంత్ రెడ్డి వెంకేశ్వర్లు సత్యనారాయణ నారాయణ భాస్కర్ యాదవ్ జగన్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ సంతోష్ ఆర్ సత్యనారాయణ గోపాల్ రెడ్డి సత్యం జాఫర్ మల్లేష్ శ్రీనివాస్ బాబు రావు కుమ్మరి మనయ్య రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ ప్రతినిధి

భీమ్గల్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం బాల్కొండ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ యూనుస్, షేక్ వహాబ్, కార్యకర్తలతో కలిసి, మస్జీద్ వద్ద ప్రత్యేక ప్రార్థన అనంతరం మున్సిపల్ వార్డుల్లో ముస్లిం సోదరులను కలిసి, ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతు రుణాల మాఫీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పది లక్షలకు ఆరోగ్యశ్రీ తదితర పథకాలు అమలు చేస్తూ పేదలకు అండగా నిలిచిందని, కాంగ్రెస్ అభ్యర్థులను హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.



# వేములవాడలో భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలి

## : ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా వీఐపీ దర్శనాల కోసం చేసిన ప్రత్యేక ద్వారం, బారికేడింగ్ ను పరిశీలించి శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఈ రాజేష్ కు సూచనలు చేశారు. క్యూ లైన్లు పరిశీలించి, నీటి సదుపాయం ఏర్పాట్లను సందర్శించి ఎక్కువ చోట్ల తాగునీటి పాయింట్లు పెట్టి భక్తులకు అందించాలని సూచించారు. అక్కడి నుంచి నూతన బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో స్వామివారి ప్రసాదం కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళ్యాణకట్టను పరిశీలించి.. పలు సూచనలు చేశారు. మొబైల్ టాయిలెట్ల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు.

**జాతర వైభవంగా నిర్వహించాలి**

మహా శివరాత్రి సందర్భంగా స్వామి వారి ఆలయాన్ని పూల అలంకరణతో అందంగా ముస్తాబు చేసి.. జాతరను వైభవంగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పార్కింగ్ స్థలం వద్ద కోడెల టికెట్ కౌంటర్, పందిర్లు, శివార్చన స్టేజీ పరిశీలించారు. మహా శివరాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓ రాధాభాయి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# గుప్త నిధుల పేరుతో మోసం చేసిన నకిలీ బాబా గ్యాంగ్ గుట్టురట్టు.

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్-ఏడుగురు అరెస్ట్,జిల్లాలో 12 కేసులు నమోదు,కోటి పైగా వసూలు.




నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :

జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లోని స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గుప్త నిధుల పేరుతో మోసం చేసిన నకిలీ బాబా అతని గ్యాంగ్ 12 మంది వివరాలను వెల్లడిస్తూ,ఏ1.దర్శనాల రాజ్‌కుమార్ దర్శనాల రాజు,తండ్రి అశోక్,వయస్సు: 23 సం.లు,నివాసం: పిప్పల్కోటి గ్రామం, భీమ్పూర్ మండలం,ఆదిలాబాద్ జిల్లా., ఏ2.అర్దంగి మహేందర్,తండ్రి: చిన్న భూమన్న, వయస్సు: 35 సం., నివాసం: ఘోట్కూరి గ్రామం, తాంసి మండలం,ఆదిలాబాద్ జిల్లా., ఏ3.బలేవర్ నవీన్, తండ్రి: మధుకర్, వయస్సు: 24 సం., నివాసం: పిప్పల్కోటి గ్రామం, భీమ్పూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా., ఏ4. రింగన్ కిరణ్, నివాసం: పిప్పల్కోటి గ్రామం, భీమ్పూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా., ఏ5.ఏటి శ్యామ్, నివాసం: పిప్పల్కోటి గ్రామం, భీమ్పూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా., ఏ6. కదిరి అఖిల్, నివాసం: పిప్పల్కోటి గ్రామం, భీమ్పూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా., ఏ7. ధోనిపెల్లి అరుణ్ కుమార్, నివాసం: పిప్పల్కోటి గ్రామం, భీమ్పూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా. భీంపూర్ పోలీస్ స్టేషన్ పరదీలోని పిప్పలకోటి గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు దర్శనాల రాజ్ కుమార్ అను వ్యక్తి గత మూడు సంవత్సరాల క్రితం తనకు దేవర వస్తుందని,తనకు మంత్ర శక్తి ఉందని చుట్టూ పక్కల గ్రామాల వారిని నమ్మించినాడు.ప్రజలు అతనిని నమ్మి అతని వద్ద వచ్చి తమ బాధలను,కష్ట సుఖములను చెప్పేవారు,వారికి తన మంత్ర శక్తి ద్వారా కష్టాలను దూరం చేస్తానని నమ్మించడం తో చాలామంది పరిచయం అయ్యారు.అదే క్రమంలో కొంతమందితో అతను,నేను మంత్ర శక్తి ద్వారా బంగారం తవ్విస్తాను,అని నమ్మించి వారినుండి ఇష్టం వచ్చినట్టు డబ్బులు తీసుకొని అతని బావ మహేందర్ మరియు మిత్రులు నవీన్, అరుణ్,శ్యామ్,అఖిల్ మరియు కిరణ్ లతో కలిసి పథకం ప్రకారం గుప్త నిధులు ఉన్నాయంటూ చెప్పిన వారి ఇంటికి వెళ్ళి అతని మిత్రుల సాయంతో గుంతను తవ్వించి అందులో నుండి తనతో ముందుగా తీసుకొచ్చిన కుండలో మట్టి మరియు ఆన్లైన్ ఫ్లిప్కార్ట్ కార్డ్ ద్వారా ఆర్డర్ చేసిన నకిలీ నాణేలు కుండలో పెట్టి,ఆ కుండను తవ్వకం లో వెళ్ళినట్టు సృష్టించి దూరం నుండి నకిలీ నాణేలు చూపెట్టి,నమ్మించి తర్వాత ఒక ఎర్రని బట్టతో అట్టి కుండను చుట్టి దానికి 41 రోజులు దాన్ని ముట్టకుండా,పూజలు చేయాలని తర్వాతా అతను వచ్చి తీసిస్తానీ చెప్పి నమ్మించి డబ్బులు తీస్కొని పారిపోయేవాడు.ముందే పూజ చేసిన బిందెతీస్తే తీసిన వారు చనిపోతారని భయపెట్టి వెళ్తారు.ఆ విదంగా నేరస్థుడు దర్శనల రాజు తన మిత్రులైన నవీన్,అరుణ్,శ్యామ్ అఖిల్ మరియు కిరణ్ మరియు బావ మహేందర్ లతో కలిసి మొత్తం 26 మంది వద్ద నుండి రూ.1,03,80,000 (ఒక కోటి మూడు లక్షల ఎనబై వేలు ) తీసుకొని మోసాగించినదాని ఇప్పుడు వరకు చేసిన దర్యాప్తులో తేలిందన్నారు.ఇప్పటికీ వీరిపై జిల్లాలోని బీంపూర్ పోలీస్ స్టేషన్ నందు 6,మావల పోలీస్ స్టేషన్లో ఒకటి,నేరడిగొండ పోలీస్ స్టేషన్లో ఒకటి, బోథ్ పోలీస్ స్టేషన్ నందు రెండు,రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఒకటి,జైనథ్ పోలీస్ స్టేషన్ నందు ఒకటి,మొత్తం 12 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు.ఇంకా దర్యాప్తు కొనసాగుతుందని వీరి ద్వారా మోసపోయిన బాధితులు ఇంకా ఎవరైనా ఉన్నట్లయితే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చని తెలిపారు.డబ్బులు ఊరికే రావని ఇలాంటి నకిలీ బాబాలను నమ్మి ప్రజలు డబ్బులను వేచ్చించకూడదని సూచించారు.నిందితుల వద్ద నుండి ఒక షిఫ్ట్ డిజైర్ కారు,ఒక బైకు,7 మొబైల్ ఫోన్లను,గుప్త నిధుల పేరుతో మోసం చేసిన నకిలీ బంగారు నాణాలు కుండలు పలు బట్టలు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.కేసును చేదించడంలో కీలక పాత్ర పోషించిన జైనథ్ సిఐ,బీంపూర్ ఎస్సై మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు జి శ్రావణ్,ఎస్సై విక్రమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ లో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

### స్థానిక నాయకులతో ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ రోడ్ షో బీజేపీ,బీఆర్ఎస్ పై విమర్శలు

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ఆదిలాబాద్ :

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల ను కొట్టి అదాని అంబనీ లాంటి పెద్దోళ్లకు పెద్దపీఠ వేస్తోందని ఏఐసీసీ కార్యదర్శి మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు సచిన్ సావంత్ విమర్శించారు.శుక్రవారం ఆదిలాబాద్ పర్యటనకొచ్చిన ఆయన మున్సిపల్ వార్డులలో డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రచారం నిర్వహించారు.పలు వార్డులలో రోడ్ షోలలో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందన్నారు.అలాంటి బీజేపీ కి గట్టి బుద్ధి చెప్పాలన్నారు.స్థానికంగా అందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి మున్సిపల్ లో బీజేపీ,బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలన్నారు.వార్డులు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే జరుగుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులనే గెలిపించాలని కోరారు.అటు డీసీసీ అధ్యక్షుడునరేష్ జాదవ్,అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు తెలియపరుస్తూ ఓట్లు అభ్యర్థించారు.త్వరలో ప్రతీ మహిళకు నెలకు 2500 పథకం అమలు కానుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు,మాజీ డీసీసీబీ చైర్మన్లు అడ్డి భోజరెడ్డి,ముడుపు దామోదర్ రెడ్డి, బాలూరి గోవర్ధన్ రెడ్డి,గంద్రత్ సుజాత,సాజిద్ ఖాన్,అల్లూరి సంజీవ్ రెడ్డి,బోరంచు శ్రీకాంత్ రెడ్డి,మాజీ జడ్పిటీసి కొండా గంగాధర్,లోక ప్రవీన్ రెడ్డి,దర్శనాల లక్ష్మణ్,దీపక్ రావు,మునిగేలా నర్సింగ్,నాగర్కర్ శంకర్,శ్రీలేఖ ఆదివాసీ,తదితరులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ లో 20 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించాలి

### : మంత్రి పొన్నం ప్రభాకర్

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ముస్తాబాద్

హుస్నాబాద్ మున్సిపల్ 20 వార్డుల్లో 20 మంది కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించాలని శుక్రవారంమంత్రి పొన్నం ప్రభాకర్, ఓటర్లకు పిలుపునిచ్చారు. భారీ ర్యాలీతో మహిళలు కార్యకర్తలతో కలిసి సిద్దిపేట – హనుమకొండ జాతీయ రహదారి పై ఇంటింటి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండ రజిత చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.హుస్నాబాద్ లో ప్రధాన రహదారులపై ఉన్న వ్యాపారస్తులతో వారి షాపులకు ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం చూపుతున్నామని భవిష్యత్ లో భారీ వర్షాలకు ముంపు ప్రభావం ఉండదని, హుస్నాబాద్ పట్టణాన్ని మరింత విస్తరిస్తూ ఉపాధి అవకాశాలు పెంచడం తో పాటు పెద్ద నగరాల్లో ఉన్న అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అండగా ఉండాలని అన్నారు.



# ప్రమోద్ కుటుంబానికి సీఎం, కోటి రూ. చెక్కు అందజేత

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిజామాబాద్ బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గతేడాది విధి నిర్వహణలో దుండగుల చేతిలో కత్తిపోటుకు గురై ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి ప్రభుత్వ ఆర్థిక సహాయంగా 1 కోటి రూపాయల చెక్కును ప్రమోద్ భార్య ప్రణీత అందించారు. 'ప్రజా పాలన ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదికగా ముఖ్యమంత్రి, వారి కుటుంబ సభ్యులకు ఆ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జిల్లా ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ రామరాజు గౌడ్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. చైర్మన్ గా సర్పంచ్ రామరాజు గౌడ్, ఉప సర్పంచ్, స్వచ్ఛంద సంస్థ లైన్స్ క్లబ్ మెంబర్, కార్యదర్శి రేణుక, కమిటీ సభ్యులు 15 మంది కలిసి సమావేశం నిర్వహించారు. బాలల హక్కుల పరిరక్షణ, పోషణ, విద్య, వైద్యం, సంరక్షణ, బాల్య వివాహాల నివారణ, పిల్లలు భావి భారత పౌరులుగా ఎదగడానికి అండగా నిలవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, ఏఎల్ఎంఎస్సి కమిటీ ఏర్పాటు చేసి, ప్రతినెల సమావేశం నిర్వహించి, అంగన్వాడి సేవలు అందరికీ అందాలని అన్నారు. సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి ప్రీస్కూల్ ప్రాముఖ్యత ప్రీ స్కూల్ కి పిల్లల్ని పంపించడం వల్ల చెప్పే సిలబస్ మేధో వికాసం జరుగుతుందని, సర్వాంగ వికాసం కలిగిన భావిభారత పౌరులు నిర్మాణం కావాలని, దానికి పునాది లాంటిది ప్రీ స్కూల్ ఏజ్ కాబట్టి తల్లులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ టి.రమాదేవి, హెచ్ఈఓ, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# సౌమ్య కుటుంబానికి సీఎం, కోటి రూ. చెక్కు అందజేత

నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిజామాబాద్ బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇటీవల విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య కుటుంబానికి ప్రభుత్వ సాయంగా 1 కోటి రూ. చెక్కును వారి తల్లి, ఇతర కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రజా పాలన ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదికగా ముఖ్యమంత్రి, వారి కుటుంబ సభ్యులకు ఆ చెక్కును అందించారు.



# మద్రాస్ హైకోర్టులో నటుడు విజయ్‌కు చుక్కెదురు

## ఆదాయపన్ను శాఖ జరిమానాపై పిటిషన్ కొట్టివేత



**చెన్నై,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

మద్రాసు హైకోర్టులో నటుడు, టీవీకే అధినేత విజయ్ కు చుక్కెదురైంది. ఆదాయపన్ను శాఖ విధించిన పెనాల్టీకి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించగా.. విచారించిన న్యాయస్థానం విజయ్ పిటిషన్‌ను కొట్టేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ రూ. 1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. దీనిపై 2022లో విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. గత నెలలో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఇప్పుడు పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపన్ను రిటర్ను దాఖలు చేసినప్పుడు ఆ ఏడాది విజయ్ రూ. 35 కోట్లు ఆదాయం పొందినట్లు ఆదాయ పన్ను శాఖ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేసింది. అందుకు సంబంధించి మదింపు చేపట్టిన ఆదాయపన్ను శాఖ విజయ్ ఇంట్లో జరిపిన సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలను సరిచూడగా 'పులి' సినిమాకు తీసుకున్న రూ. 15 కోట్ల ఆదాయాన్ని లెక్కల్లో చూపలేదని తేలింది. ఆ ఆదాయాన్ని దాచినందుకు రూ. 1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఆదాయపన్ను శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ విజయ్.. మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. విజయ్ నటించిన కొత్త సినిమా 'జన నాయగన్' వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ ఎప్పుడనే ఉత్కంఠ ఇంకా వీడలేదు. ఈ క్రమంలో పన్ను జరిమానా కేసులో విజయ్ రిట్ పిటిషన్‌ను మద్రాస్ హై కోర్టు శుక్రవారం కొట్టివేసింది. 2015 సెప్టెంబర్ 30న ఐటి అధికారులు నిర్వహించిన సోదాలను అనుసరించి మాత్రమే నటుడు విజయ్ పన్నులు చెల్లించారని, అంతకు ముందు వచ్చిన ఆదాయానికి సంబంధించి కాదని, ఐటి శాఖ విధించిన జరిమానాను రద్దుచేయలేమని జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి తీర్పునిచ్చారు. ఆదాయపన్ను చట్టం ప్రకారం నిర్దేశించిన కాల పరిమితిలోపు జరిమానా ఉత్తర్వు జారీ చేయబడిందని ఆయన తేల్చారు. 015-16 ఆర్థిక సంవత్సరంలో అదనపు ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెల్లడించి నందుకు ఆదాయ పన్ను శాఖ తనకు రూ. 1.50కోట్ల జరిమానా విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2022లో నటుడు విజయ్ రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2015లో వచ్చిన పులి సినిమా నిర్మాతలు, ఎస్‌కెటి స్టూడియోస్‌కు చెందిన పి.టి. సెల్వకుమార్, శిబు చెక్కుల ద్వారా రూ. 16కోట్ల పారితోషకంతో పాటు రూ. 4.93 కోట్ల నగదును చెల్లించారని, చెక్కు మొత్తానికి మాత్రమే పన్ను మినహాయింపు (టిడిఎస్) జమ చేశారని, నగదు లావాదేవీకి కాదని ఐటి శాఖ పేర్కొంది.

# ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

## పటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ

## మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో తాజాగా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్‌ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు. అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

## -కనీస వేతనాల అమలుకు డిమాండ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

కనీస ఛార్జీలు, డ్రైవర్ల పని పరిస్థితులపై ఓలా, ఉబర్, ర్యాపిడో డ్రైవర్లు శనివారందేశవ్యాప్త సమ్మెకు దిగనున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ సమ్మె నిర్వహిస్తున్నారు. కనీసం ఆరు గంటల పాటు డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొంటారని కార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సమ్మె కారణంగా దేశవ్యాప్తంగా క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీ సేవలకు అంతరాయం ఏర్పడనుంది. సమ్మెలో పాల్గొనే డ్రైవర్ల సంఖ్యను బట్టి ఆయా ప్రాంతాల్లో సేవల్లో సమ్మె తీవ్రత కనిపించనుంది. కనీస ఛార్జీలు, గిగ్ వర్కర్ల పని పరిస్థితులను నిరసిస్తూ ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ గిగ్ అండ్ ఎ÷-లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్ పేర్కొంది.క్యాబ్ సేవలను నియంత్రించేందుకు తీసుకొచ్చిన మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్, 2025 ఉన్నప్పటికీ ఆయా ఎ÷-లాట్‌ఫామ్స్ మాత్రం ఇష్టానుసారం ఛార్జీలు నిర్ణయిస్తున్నాయని కార్మికసంఘాలు పేర్కొంటున్నాయి. కాబట్టి ప్రభుత్వమే జోక్యం చేసుకుని కనీస ఛార్జీలను నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేటు వాహనాలను కమర్షియల్ అవసరాలకు వినియోగించడంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. డ్రైవర్ల ఆదాయానికి రక్షణ కల్పించడంతో పాటు, పని పరిస్థితుల మెరుగు కోరుతూ ఈ సమ్మె చేపడుతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్విక్‌కామర్స్ వర్కర్లు సమ్మె చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో కేంద్రం చొరవ తీసుకుని 10 నిమిషాల డెలివరీ హామీని తొలగించాలని ఆయా కంపెనీలకు సూచించింది. దీంతో బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెఎ÷-టో 10 నిమిషాల హామీని తొలగించాయి.

# మార్చిలో ప్రారంభానికి సిద్ధమైన సనత్‌నగర్ ఆస్పత్రి

## మంత్రి ఆదేశాలతో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పరిశీలన

## ఫిబ్రవరి 28లోగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశం

## ఫిబ్రవరి 12 నుంచి విధుల్లోకి 100 మంది వైద్య సిబ్బంది

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

సనత్‌నగర్ తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ను మార్చిలో ప్రారంభించేందుకు చేపట్టిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. రోడ్లు / భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శుక్రవారం ఆసుపత్రి ప్రాంగణాన్ని విస్తృతంగా పరిశీలించారు. ఇంజనీరింగ్ ప్రతినిధులతో కలిసి అన్ని అంతస్తులలో కొనసాగుతున్న పనులను సమీక్షించారు. ఎమర్జెన్సీ విభాగం, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలు, సెంట్రల్ స్టెరైల్ సర్వీసెస్ విభాగం సిద్ధతను ప్రత్యేకంగా పరిశీలించారు. ఫిబ్రవరి 28లోగా మిగిలిన అన్ని సివిల్, మౌలిక వసతుల పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆసుపత్రి అంతటా సైన్‌బోర్డులు వంటి సహాయక వసతులను ఈ నెలాఖరులోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈపీసీ పరిధిలోని వైద్య పరికరాలన్నీ ఇప్పటికే అమర్చినట్లు కాంట్రాక్టర్ వెల్లడించగా, మొత్తం 540 వైద్య మరియు అనుబంధ పరికరాల కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఆసుపత్రి కార్యకలాపాల ప్రారంభానికి ముందుగా పరికరాల పరీక్షలు, ట్రయల్ రన్స్ నిర్వహించేందుకు వైద్య, సాంకేతిక సిబ్బందిని వెంటనే నియమించాలని వైద్య విద్యా డైరెక్టర్‌ను ఆదేశించారు. ఫిబ్రవరి 12 నుంచి 28 మధ్య తొలి దశలో 100 మంది వైద్య, పారా వైద్య మరియు హౌస్‌కీపింగ్ సిబ్బందిని విధుల్లోకి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. నెలాఖరుకు పూర్తి సిబ్బంది నియామకం పూర్తవుతుందని వెల్లడించారు.మార్చిలో సనత్‌నగర్ ప్రజలకు అందుబాటులోకి రానుండటంతో, హైదరాబాద్ నగరానికి మరో కీలక ప్రభుత్వ వైద్య సంస్థగా ఇది నిలవనుందని అధికారులు తెలిపారు.

# వాట్సాప్ మీ సేవకు ఆదరణ

## 3.25 లక్షల మందికి డిజిటల్ పౌర సేవలు

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ మీ సేవ విధానానికి అత్యధిక ప్రజాదరణ లభించిందని సర్కార్ శుక్రవారం వెల్లడించింది. దీంతో ఇప్పటివరకూ 3.25 లక్షల మందికి డిజిటల్ పౌర సేవలు అందినట్లు వివరించింది. ఈ వాట్సాప్‌లో 4.5 లక్షల మంది నమోదు చేసుకోగా.. 3.25 లక్షల మంది ఈ సేవలు పొందినట్లు గణాంకాలతో సహా విశదీకరించింది. కాగా, 24 గంటలపాటు 8096958096 వాట్సాప్ నంబర్ ద్వారా సేవలు అందిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. పది కంటే ఎక్కువ శాఖలకు చెందిన 581 రకాల సేవలను ఈ వాట్సాప్ నెంబర్ ద్వారా అందుబాటులో తీసుకువచ్చింది. క్యాస్ట్, ఆదాయం, బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం ఈ వాట్సాప్ నెంబర్‌ను అత్యధికంగా వినియోగించినట్లు గుర్తించింది. మీ సేవా స్టేటస్, సర్టిఫికేట్ డౌన్‌లోడ్ అన్నీ వాట్సాప్‌లోనే పొందవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదే పదే మీ సేవా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వాట్సాప్ ద్వారా ఈ సేవలు అందిస్తోందని వివరించింది. 2025 నవంబర్ 18వ తేదీన ఈ సేవలను తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ప్రారంభించారు. డిజిటల్ అవగాహన లేని వారికీ సులభంగా ఈ సేవలు అందిస్తోంది. అలాగే ఈ వాట్సాప్ మీ సేవ ద్వారా 31 దేవాలయ సేవలు అందుబాటులోకి వచ్చాయి. దేవుని దర్శనం, వసతితోపాటు సేవలన్నీ ఈ వాట్సాప్‌లోనే బుకింగ్ చేసుకునే అవకాశాన్ని ఈ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇక రానున్న రోజుల్లో 108, 101, 102 ఎమ్జ్గ÷న్సీ సేవలను సైతం ఈ వాట్సాప్ నెంబర్‌కు అనుసంధానం చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా 5వేలకు పైగా ఉన్న మీ సేవా కేంద్రాల్లో రోజుకు 80 వేల నుంచి లక్ష మంది వరకూ సేవలు పొందుతున్నారు. 2023 నవంబర్ 1 నుంచి 2026 జనవరి 31వ తేదీ వరకూ 5.98 కోట్ల లావాదేవీలు జరిగాయని తెలిపింది. వాటి విలువ రూ.3,811 కోట్లు ఉందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

# మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

## - పన్నుల్లో ప్రజలకు వెసులుబాటు కల్పిస్తాం

## -కోతులు, కుక్కల బెడదను నివారిస్తాం

## మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు రామ్

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**



తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. భాజపా విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పన్నుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని.. అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు.ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు.కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులను కార్యకర్తల్లా ఉవయొాగించుకుంటుందని దుయ్యబట్టారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలపై దాడులు చేస్తే మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో భాజపా సర్కార్ ఉన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. పన్నుల పెంపు లేదు, వారం రోజుల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు, బస్తీ దవాఖానలు, స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి, క్లీన్ సిటీ, గ్రీన్ టౌన్. 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , దేవాలయాల రక్షణ, మహిళల రక్షణ. మున్సిపాలిటీల్లో దోమలు, పందులు, కుక్కలు, కోతుల బెడద నివారణ. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టో అంటూ రూపకల్పన తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది. 60 శాతానికి పైగా మున్సిపాలిటీలు, కనీసం 5 కార్పొరేషన్లను దక్కించుకోవాలని టార్గె÷ట్ పెట్టుకుంది. ఇందుకోసం స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కష్టపడుతున్నారు. బీజేపీ యువ మోర్చాకు ఈ ఎన్నికల్లో ప్రత్యేక టాస్క్ ఇచ్చారు. జెన్-జీ టార్గెట్‌గా ప్రచారంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు..

# ఎన్‌కౌంటర్‌లో కామారెడ్డి మావోయిస్ట్ మృతి

**నాగపూర్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

మహారాష్ట్రలోని గడ్చిరోలిలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. భమ్రాగఢ్ తాలూకా ఫడేవా అటవీప్రాంతంలో గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. నిన్న ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా, ఇవాళ మరో నలుగురి మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో గడ్చిరోలి డివిజన్ కమిటీ ముఖ్య నేత ప్రభాకర్ ఉన్నట్టు గుర్తించారు. అతడి స్వస్థలం తెలంగాణలోని కామారెడ్డి. మావోయిస్టు ప్రభాకర్‌పై రూ. 50లక్షల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో సహా పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో పవన్ ప్రచారం రద్దు

**నల్లగొండ,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది.. ఆదివారం నల్గొండలో బీజేపీ తరపున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని ముందే ప్రకటించింది తెలంగాణ బీజేపీ.. అయితే, తాజాగా పవన్ పర్యటన రద్దు అయినట్టు వెల్లడించింది.. ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు.. వ్యక్తిగత కారణాలతో పవన్ పర్యటన రద్దయ్యిందని ప్రకటించింది బీజేపీ.. ఇక, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 336 వార్డుల్లో జనసేన పార్టీ తరపున అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.. ఈ నెల 11వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 336 వార్డుల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్టు పార్టీ ప్రకటించింది.. ఇందుకు సంబంధించి పార్టీ అభ్యర్థుల ః-ఫారమ్‌లు దాఖలు చేయగా, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఆమోదించారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేయనున్నారని పార్టీ వెల్లడించింది..

# మిర్చిరైతులకు మంచి రోజులు

## వరుసగా పెరుగుతున్న ధరలతో ఆనందం

వరంగల్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):

మిర్చి రైతులకు చాలాకాలం తరవాత మంచిరోజులు వచ్చాయి. పంటలకు గణనీయంగా ధరలు పలుకుతున్నాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు ఘాటెక్కుతున్నాయి. గత రికార్డులను బ్రేక్ చేస్తూ వండర్‌హాట్ రకం మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.38వేల ధర పలికి రికార్డు సృష్టించింది. ఏనుమాముల మార్కెట్‌కు మిర్చి రాబడులు గణనీయంగా తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కాగా, బుధవారం వండర్‌హాట్ మిర్చి రూ.37,100 ధర పలికి ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ఒక్క రోజు వ్యవధిలోనే రూ.900 పెరిగి రూ.38వేలు పలకడం విశేషం. వరుసగా రెండు రోజుల నుంచి మిర్చి ధరలు రికార్డు స్థాయికి చేరుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వండర్‌హాట్, 341 రకాలను సాగు చేసిన రైతులకు మంచి లాభాలు వస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే యూఎస్ 341 రకం మిర్చికి రూ. 26,700, దీపిక రకం మిర్చికి రూ.27వేలు, తేజ రకం మిర్చికి రూ.19,500, పత్తికి రూ.7,630, మినుములకు రూ.8,602, పెసర్లకు రూ.8,352 గరిష్ఠంగా ధరలు పలికాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పత్తి ధర స్వల్పంగా తగ్గింది. బుధవారం రూ.7,700 ఉండగా ఒక్క రోజులో క్వింటాల్‌కు రూ.70 తగ్గి రూ.7,630కి పడిపోయింది. దీంతో ధరలో స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది.



# గడ్చిరోలిలో మరోమారు కాల్పులు

## ముగ్గురు మావోయిస్టుల మృతి

రాయపూర్, ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్)

మహారాష్ట్ర – ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు జరిగాయి. గడ్చిరోలి అడవుల్లో జరిగిన ఈ కాల్పుల ఘటనలో భారీ నష్టం వాటిల్లింది. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో.. పోలీసులు, భద్రతా బలగాలు గురువారం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు అడవిలోకి ప్రవేశించగానే మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు మొదలయ్యాయి. ప్రతిగా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. ఈ హోరాహోరీ పోరులో కమాండో దీపక్ ప్రాణాలు కోల్పోగా, గాయపడిన మరో అధికారిని మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిలో ఏకే-47, ఃూఒఖీ స్వాధీనం చేసుకున్నాయి భద్రతా బలగాలు. ఘటనా స్థలంలో పోలీసులు.. ఆయుధాలు, విప్లవ సాహిత్యం, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ ప్రాంతంలో ఇంకా కొందరు మావోయిస్టులు దాగిఉండే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌తో గడ్చిరోలి జిల్లాలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. స్థానికులను అప్రమత్తం చేసిన అధికారులు.. అటవీ ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచనలు జారీ చేశారు. ఎన్‌కౌంటర్ పూర్తైన తర్వాత మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# పటాన్‌చెరులో పలువురు బిఆర్‌ఎస్‌లో చేరిక

సంగారెడ్డి,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):

మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి హరీశ్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్ నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.

# రేవంత్‌పై ఎన్నికల పిటిషన్

## రేవంత్ అభ్యర్థనకు హైకోర్టు తిరస్కరణ

హైదరాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):

హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. 2023లో భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు కాగా, వాటిని రద్దు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

# జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

## పన్నుల భారం మోపినోళ్లకు ఓటేద్దామా చెప్పండి

## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకుల బాగుపడతాయి-మున్సిపల్ ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు



సంగారెడ్డి,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు ఓటర్లను ప్రశ్నించారు. మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజక వర్గంలోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్య టించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపామని చెప్పారు. కానీ కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండి పడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. జిన్నారం సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని, కాబట్టి అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# ఇస్లామబాద్‌లో ఆత్మాహుతి దాడి

## సుమారు 25మంది దుర్మరణం

ఇస్లామాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):

పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో భారీ పేలుడు సంభవించింది. షెహజాద్ టౌన్ ఏరియా టేర్లాయి ఇమామ్ బారగాహ్ వద్ద జరిగిన ఈ పేలుడులో సుమారు 25మంది మరణించగా.. 80 మందికి పైగా గాయపడినట్టు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు చెబుతున్నారు. ఇది ఆత్మాహుతి బాంబర్ దాడిగా అనుమానిస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే పెద్దఎత్తున భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని తక్షణ సహాయక చర్చలు చేపట్టాయి. క్షతగాత్రులను పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు తరలిస్తున్నారు. ప్రస్తుతం సహాయక చర్చలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నాడు ప్రార్థనల అనంతరం ఈ ఆత్మాహుతి దాడి జరిగినట్టు చెబుతున్నారు. ఇది బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పనిగా అనుమానిస్తున్నారు. దాడి నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో అత్యవసర పరిస్థితిని అధికారులు ప్రకటించారు. గత మూడు నెలల్లో ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడులు జరగడం ఇది రెండోసారి. గతేడాది నవంబర్‌లో ఇస్లామాబాద్ జిల్లా జ్యుడిషియల్ కాంప్లెక్స్ వద్ద జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మరణించగా.. 27 మంది గాయపడ్డారు.

# వాచ్‌మెన్‌కు మత్తుమందు ఇచ్చి చోరీ

## జూబ్లీహిల్స్‌లో ఘరానా దొంగతనం

హైదరాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధి నందగిరి హిల్స్‌లోని ఓ ఇంట్లో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఆ ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలను దొంగలు దోచుకెళ్లారు. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందగిరి హిల్స్‌లోని ఓ ఇంట్లో దోపిడీ దొంగలు విలువైన బంగారు ఆభరణాలను చోరీ చేశారు. రూ.20 లక్షలు విలువ చేసే బంగారం, డైమండ్స్ దోచుకెళ్లారు. నిందితుల కోసం నాలుగు ప్రత్యేక బృందాలను పోలీసులు ఏర్పాటు చేశారు. నందగిరి హిల్స్ నుంచి జూబ్లీ చెక్ పోస్ట్ వరకు సీసీ టీవీలను పరిశీలించారు. మొదటగా.. ఆ ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉన్న వాచ్‌మన్‌కు మత్తుమందు కలిపి ఇచ్చారు. ఆ తర్వాత ఆయన ఆపస్మారక స్థితిలోకి వెళ్లేలా చేశారు. వాచ్‌మన్ మత్తులోకి జారుకోగానే దొంగలు ఇంట్లోకి చొరబడ్డారు. ఇంటి లాకర్‌లోని బంగారు ఆభరణాలు మొత్తం ఎత్తుకెళ్లారు. ఈ చోరీ కేసులో నలుగురు నేపాలీలను ప్రధాన అనుమానితులుగా భావిస్తున్నారు పోలీసులు. బాధితుల ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. దొంగల కదలికలను గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దొంగలు నగరం విడిచి వెళ్లకుండా విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లలో ముమ్మర తనిఖీలు చేస్తున్నట్లు సమాచారం. గతంలోనూ ఈ తరహా నేరాలకు పాల్పడిన పాత నేరస్థుల జాబితాను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. నగరంలో నేపాలీ గ్యాంగ్‌ల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా పని మనుషులు, వాచ్‌మెన్‌లను నియమించే సమయంలో వారి ఆధార్ కార్డులు, పూర్తి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# పార్టీలో తన వర్గాన్ని దూరం పెట్టారు

## రాజకీయంగా దెబ్బకొట్టేందుకు యత్నాలు

## కాంగ్రెస్ తీరుపై జీవన్ రెడ్డి ఆవేదన

జగిత్యాల,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):

జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. ఎన్నికల్లో తన వర్గానికి సీట్లు కేటాయించకుండా పక్కకు పెట్టడంపై ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయంగా తన మెడ నరకడానికి కాంగ్రెస్ పార్టీలో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తన భుజాలుగా ఉన్న వ్యక్తులను తనకు దూరం చేశారని చెప్పారు. పార్టీ మారితే రాళ్లతో కొట్టమని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ప్రచారం సందర్భంగా పార్టీకి చెందిన మహిళలు, కార్యకర్తలతో ఆయన తన బాధను చెప్పి కన్నీళ్లు పెట్టుకున్నారు. దాంతో వారు జీవన్‌రెడ్డిని ఓదార్చారు. మున్సిపాలిటీలో తాము మీ వర్గాన్ని గెలిపించి తీరుతామని చెప్పారు. కాగా చట్టసభలకు ఏ పార్టీ తరఫున గెలిస్తే ఆ పార్టీలోనే ఉండాలని గతంలో రాహుల్‌గాంధీ చెప్పిన విషయాన్ని జీవన్‌రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ఆయన పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో చెప్పారని, కానీ ఆయనే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వేరే పార్టీల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వాళ్లను ఓటుతో కొట్టాలని తాను అంటున్నానని చెప్పారు. తన వర్గం వారికి కాంగ్రెస్ సీట్లు నిరాకరించడంతో కొన్ని వార్డుల్లో స్వతంత్ర్యులుగా బరిలో దిగిన తన వర్గం వారి తరఫున జీవన్‌రెడ్డి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన వర్గాన్ని పక్కనపెట్టి.. తనతోపాటు బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన వారిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. సంజయ్ కుమార్ తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని చెబుతున్నారని, కానీ కాంగ్రెస్ జెండా పట్టుకుని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లోనే ఉన్నా అంటూ సంజయ్ కాంగ్రెస్ జెండాను ఎత్తుకుపోయాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడ్డారని వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ 75 శాతానికి పైగా స్థానాలు గెలుస్తుంది

## ప్రచారంలో మంత్రి దామోదర రాజనర్సింహ

రంగారెడ్డి,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):

తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న క్రమంలో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి ప్రధాన పార్టీలు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ కీలక వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 75 శాతానికి పైగా స్థానాలు గెలుస్తుందని అన్నారు. ప్రచారంలో అమ్మా.. బాగున్నారా.. మా పాలన ఎలా ఉంది.. పథకాలు అందుతున్నాయా.. మీ ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది.. అంటూ... ఓటర్లను మంత్రి దామోదర రాజనర్సింహ పలకరించారు. 14వ వార్డు అభ్యర్థి అందెమోహన్ తరఫున ఇంటింటి ప్రచారానికి వచ్చిన ఆయన స్థానిక భవాని మాత ఆలయం దగ్గర రచ్చబండ ఏర్పాటు చేసి మహిళలతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలువీధుల్లో తిరిగి కాంగ్రెస్ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. తమ అభ్యర్థి అందెమోహన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు దామోదర రాజనర్సింహ. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో 75శాతానికి పైగా గెలుస్తుందని అన్నారు. తమ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తుందన్నారు. సీఎం పని తీరుతో ప్రజలు సంతృప్తి గా ఉన్నారని అన్నారు రాజనర్సింహ.



# ఏడుపాయలలో శివరాత్రి జాతర-15 నుంచి 17 వరకు నిర్వహణ

మెదక్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):

అత్యంత వైభవంగా జరిగే రెండో అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత మహాజాతరకు ముహూర్తం ఖరారైంది. ఏడు పాయల మధ్య వెలిసిన ఆ వనదుర్గమ్మ కు శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహిస్తారు. ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం , ఆలయ కమిటీ సర్వ సిద్ధం చేస్తోంది. మంజీరా నది ఏడు పాయలుగా విడిపోయి, అమ్మవారి పాదాల చెంత నుంచి ప్రవహించే ఈ పవిత్ర క్షేత్రానికి ఏటా కోట్లాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఈ ఏడాది కూడా జాతరలో భాగంగా మొదటి రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు మంజీరా నది పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి, అమ్మవారిని దర్శించుకోనున్నారు. రెండో రోజైన ఫిబ్రవరి 16న జాతరలోనే ప్రధాన ఘట్టమైన 'బండ్ల ఉత్సవం' అత్యంత కోలాహలంగా సాగుతుంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తమ ఎడ్లబండ్లను రంగురంగుల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రదర్శనగా తిరుగుతూ మొక్కులు తీర్చుకుంటారు. ఆఖరి రోజైన ఫిబ్రవరి 17న రథోత్సవంతో ఈ మహా క్రతువు ముగుస్తుంది. ఈ జాతరకు కేవలం మెదక్ జిల్లా నుంచే కాకుండా సంగారెడ్డి, సిద్దిపేట, నిజామాబాద్, కామారెడ్డి, వికారాబాద్ జిల్లాలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ , పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల నుండి కూడా సుమారు 15 లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ భారీ జనసమూహానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు స్నానాల సమయంలో ఇబ్బంది కలగకుండా మంజీరా నదిలోకి నీటిని విడుదల చేయడంతో పాటు, ఘాట్ రోడ్ల మరమ్మతులు, బారికేడ్ల నిర్మాణం , తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించారు. రవాణా సౌకర్యం కోసం తెలంగాణ ఆర్టీసీ వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను నడపనుంది. భక్తుల భద్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, భారీ పోలీస్ బందోబస్తును కూడా మోహరిస్తున్నారు. వనదుర్గమ్మ ఆశీస్సుల కోసం వచ్చే భక్తులందరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ఈ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేలా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా బడ్జెట్

## బడ్జెట్‌పై ఏర్పాటైన కార్యక్రమంలో ప్రహ్లాద్ జోషి

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2047వరకు వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా ఉందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.. తాజాగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రపంచంలోనే భారత్ ను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మోడీ కృషి చేస్తున్నారని చెప్పారు.. ఏఐ జనరేషన్ నడుస్తున్న పరిస్థితుల్లో కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నామని స్పష్టం చేశారు.. స్వాతంత్య్రం సిద్ధించాక కాంగ్రెస్ సుదీర్ఘ కాలం దేశాన్ని పరిపాలించింది.. ప్రపంచంలోనే భారత్ మూడోవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు.. ఇది భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశిరచుకుని రూపొందించిన బడ్జెట్ అని.. ఇందులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేశామని చెప్పారు.. కొంత మంది వ్యక్తులు బడ్జెట్ ను విమర్శిస్తున్నారని.. తెలంగాణకు ఏమీ ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు.. 5 వేల కిలో మీటర్ల జాతీయ రహదారులు ఇచ్చామని చెప్పారు..పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు నిధులతో పాటు గ్రాంట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.. ఆత్మ నిర్భర భారత్ కింద తెలంగాణలోని 42 రైల్వే స్టేషన్లు ఆధునికీకరించాం.. ఏడు హై స్పీడ్ రైల్ కారిడార్లలో.. మూడు హైదరాబాద్ కే కేంద్రం ఇచ్చింది.. కొన్ని పార్టీల నాయకులు తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. తెలంగాణ ప్రజల పట్ల మోడీకి ప్రేమ ఉంది.. మోడీపైన తెలంగాణ ప్రజలకు ప్రేమ ఉంది.. వీబీ జీ రామ్ జీ వల్ల ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేశారని తప్పుడు ప్రచారం చేశారు.. వీబీ జీ రామ్ జీకి బ్జడెట్లో గతం కంటే ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందని కేంద్ర మంత్రి వెల్లడించారు.



# భయభ్రాంతులకు గురిచేసేలా జగన్ యాత్ర

## మందీబార్బలంతో పరామర్శలా: ఎంపి

**అమరావతి,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

.ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా జగన్ పర్యటనలు సాగుతున్నాయని ఎంపీ అప్పలనాయుడు విమర్శించారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని టీడీపీ ఎంపీ అప్పలనాయుడు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే జగన్.. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జోగి రమేష్ ఇంటికి వెళ్తున్నారని అన్నారు. సభ్యసమాజం తలదించుకునే విధంగా మాట్లాడిన వ్యక్తుల ఇంటికి పరామర్శకు వెళ్తున్నారని మండిపడ్డారు. జగన్ పర్యటనలు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నాయని ఎంపీ ధ్వజమెత్తారురాష్ట్రం సుభిక్షంగా ఉండేలా సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతుంటే.. దానికి జగన్ ఆటంకం కలిగిస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. జగన్ పర్యటనలపై ప్రజలు విసుక్కుంటున్నారని.. వైసీపీ నేతలు బూతు పురాణాలు తగ్గించాలని కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఏదో ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్తున్నట్టు జగన్ తన పర్యటనలు చేస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సమాజానికి మార్గదర్శకంగా రాజకీయ నేతలు ఉండాలని హితవుపలికారు. వైసీపీ నేతలు.. వంగవీటి రంగా కోసం ఎప్పుడైనా విజయవాడలో ఒక్క కార్యక్రమమైనా చేశారా? అని ప్రశ్నించారు. దేశ రాజధాని ఢిల్లీలో తిరుపతి లడ్డూపై చర్చ జరుగుతోందని.. ఎవరైనా లడ్డూ ఇస్తే ఎవరి హయాంలో తయారయ్యిందని అడుగుతున్నారని ఎంపీ పేర్కొన్నారు. కాపులకు, బీసీలకు రక్షణగా ఉన్నది టీడీపీ మాత్రమే అని స్పష్టం చేశారు. తనలాంటి వారిని చట్టసభలకు పంపిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఎంపీ అప్పలనాయుడు ప్రశంసించారు.

# గ్రామసభలో స్టాళ్లను పరిశీలించిన చంద్రబాబు

## గ్రామ స్థాయి ఆర్థిక లెక్కలపై సీఎం చంద్రబాబు అసహనం

**కర్నూలు,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా 'మీ భూమి ? మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొని, రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం రైతుల్లో హర్షాతిరేకాలను కలిగించింది. గ్రామసభా ప్రాంగణంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులు, గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ హక్కులు, భూ రికార్డుల తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయి ఆర్థిక లెక్కలపై సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. 'తలసరి ఆదాయం వివరాలన్నీ ముందుగానే నేను చదువుకొని వచ్చాను' అని పేర్కొంటూ, కాకి లెక్కలు కాకుండా కరెక్ట్ డేటా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిరికి సీఎం చంద్రబాబు స్పష్టంగా సూచించారు. అధికారులు సమగ్ర అవగాహనతో, బాధ్యతగా సమాచారం ఇవ్వాలని మార్గనిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా ఆర్థిక అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సరైన డేటా, స్పష్టమైన విశ్లేషణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. బుడగ జంగాల అంశంపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని గతంలోనే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించానని తెలిపారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాల్సి ఉందని స్పష్టం చేశారు. ఎస్సీలకు రిజర్వేషన్లు మినహా అందే అన్ని ప్రయోజనాలు బుడగ జంగాలకూ అందేలా నిన్ననే సంతకం చేశానని వెల్లడించారు. బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చేంత వరకు వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# పాపం చేసిన వారు ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిందే

## టిటిడిలో తప్పలు చేసిన వారికి శిక్షలు తప్పవు-టిటిడి మాజీ ఇవో ల్వీ సుబ్రహ్మణ్యం

**అమరావతి,ఫిబ్రవరి 6(నేషనలిస్ట్ వాయిస్):**

తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీలో తప్పులు చేసిన వారికి శిక్షలు తప్పవని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, టిటిడి మాజీ ఇవో ఎల్వీ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. తాను ఒక సామాన్య భక్తుడిగా కోరుతున్నానని.. తప్పు చేసినవారు అంగప్రదక్షిణ చేస్తారో? కోనేటిలో మునుగుతారో తేల్చుకోవాలని అన్నారు. తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై శుక్రవారం నాడు టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం స్పందించారు. 2024లో లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసినట్లు సీఎం చంద్రబాబు తనకు చెప్పారని గుర్తు చేసుకున్నారు. లడ్డూ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం విచారణ కమిటీ వేసిందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ, సిట్ దర్యాప్తు చేపట్టిందని వివరించారు ఎల్వీ సుబ్రహ్మణ్యం. భవిష్యత్‌లో ఇలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఇది కేవలం తప్పిదమే కాదు.. అత్యంత దుర్మార్గమని ఆయన అభివర్ణించారు. వాస్తవాలు త్వరలోనే నిరూపితమవుతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్రమార్కులు శిక్ష అనుభవించా ల్సిందేనని స్పష్టం చేశారు. ఈ పాపాన్ని ఇప్పటికైనా రాజకీయ కోణంలో ఆలోచించొద్దని నిందితులకు హితవు పలికారు. చేసిన పాపాలను ఒప్పుకోండంటూ ఈ చర్యలకు పాల్పడిన వారికి ఎల్వీ సుబ్రహ్మణ్యం సూచించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో పని చేసే వారిలో చిత్తశుద్ధి లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల ప్రసాదంలో రసాయనాలు కలిపి మహాపాపం చేశారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అసలు తప్పే జరగలేదన్నట్లు మాట్లాడటం శోచనీయమన్నారు. తప్పు చేసిన వారిలో చిత్తశుద్ధి ఇంకా రావడం లేదని పేర్కొన్నారు. తమకు శిక్షలు పడవనే ధైర్యంతో కొందరు ఉన్నారని ఎల్వీ సుబ్రహ్మణ్యం మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీ కోసం.. రోజూ 13 నుంచి 18 వేల కిలోల నెయ్యి వినియోగిస్తారని టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం గుర్తు చేశారు. స్వామివారి పవిత్రమైన ప్రసాదాన్ని అపవిత్రం చేశారని మండిపడ్డారు. అన్నప్రసాదాల్లోనూ అదే నెయ్యి వినియోగిస్తారని వివరించారు. నాణ్యత లేదని తెలిసినప్పుడు నెయ్యి ట్యాంకర్లను ఆపేయాల్సి కదా? అని అప్పటి ప్రభుత్వాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం సూటిగా ప్రశ్నించారు.

# తప్పలను ఎత్తి చూపితే దాడులు చేస్తారా?

**పక్కా ప్రణాళికతో పోలీసుల సమక్షంలో జోగి ఇంటిపై దాడి**

**ఇల్లు తగులబడితే ఇంట్లో వారి పరిస్తితి ఏమిటి**

**వచ్చేది మా ప్రభుత్వమే..అందరి లెక్కలు తేలుస్తా**

**జోగి రమేశ్ కుటుంబానికి జగన్ పరామర్శ**

**కూటమి ప్రభుత్వ తీరుపై పోరాడుతామని వెల్లడి**



**విజయవాడ,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపితే.. ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?.. తగలబెడతారా..? అంటూ వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ ఫైర్ అయ్యారు.. జోగి రమేష్ ఇల్లు మొత్తం చిన్నాభిన్నం అయ్యింది.. పక్కనే ఉన్న కరెంట్ ప్లగ్స్ అంటుకుని ఉంటే ఇంట్లో ఉన్న వాళ్ళ నాన్న పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.. బీసీ నాయకుడి వాయిస్ అణగదొక్కాలని ఇలా చేయటం న్యాయమా..? అని ఆవేదన వ్యక్తం చేశారు.. రమేష్ ఇంటిపై 5 గంటలకు దాడి జరిగితే పోలీసులు, టీడీపీ నేతలు పథక రచన చేశారు.. పోలీసులు, టీడీపీ నేతలతో కలసి ప్లాన్ చేసి దాడి చేశారని విమర్శించారు.. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి వెళ్లి.. దాడి జరిగిన ఆ ఇంటిని పరిశీలించిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. ఆ కుటుంబాన్ని పరామర్శించారు.. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.. వారికి ధైర్యాన్ని చెప్పారు.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ నేతలు పోలీసులను వెంటబెట్టుకుని వచ్చి దాడి చేసిన వీడియో ఫుటేజ్ లు కూడా ఉన్నాయన్న ఆయన.. పోలీసుల సమక్షంలోనే నిప్పు పెట్టారు.. దాడి చేసిన టీడీపీ నేతలు మొత్తం చంద్రబాబు, లోకేష్ కి అత్యంత సన్నిహితులే అని తెలిపారు..కళ్లు మూసుకుని తెరిస్తే రెండేళ్లు గడిచాయి.. మరో మూడేళ్లు కళ్లు మూసుకుంటే వచ్చేది మన ప్రభుత్వమే..మనం నాగరిక ప్రపంచంలో ఉన్నామా..? జంగిల్ రాజ్ లో ఉన్నామా..? అనటానికి ఇదో ఉదాహరణగా పేర్కొన్నారు వైఎస్ జగన్.. జోగి రమేష్ ఆయన మీద పెట్టిన అక్రమ కేసులో విచారణకు హాజరయ్యేందుకు వెళ్లిన సమయంలో దాడి చేశారు.. లోకల్ పోలీసులతో పాటు సీపీ ఫోన్ కూడా ఎత్తలేదు.. అంబటి రాంబాబు ఇంటి దగ్గర దహనకాండ సమయంలో కూడా పోలీసులు ఇలాగే చేశారు.. పోలీసుల సమక్షంలోనే అక్కడ కూడా దాడి జరిగిందన్నారు.. జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబులు, యాసిడ్ బాటిళ్లతో దాడులు చేయడం కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు నిదర్శనమంటూ మండిపడ్డారు.. గుంటూరులో అంబటి రాంబాబు.. ఇక్కడ జోగి రమేష్ ఇంటిని ధ్వంసం చేశారు. అంబటి రాంబాబు ఇంట్లోకి చొరబడ్డారు.. విధ్వంసం సృష్టించారు. అంబటి కుటుంబ సభ్యులపై దుర్భాషలాడారు. అంబటి ఆఫీస్‌ను కూడా తగలబెట్టారు. అంబటి ఇంట్లో, ఆఫీస్‌లో జరిగిన జంగిల్ రాజ్‌ను.. జోగి రమేష్ విషయంలో కూడా కొనసాగించారని ఆవేదన వ్యక్తం చేశారు.. వచ్చేది మన ప్రభుత్వమే.. జగన్ 2.0లో అందరి లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు.. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై జరిగిన దాడిన తీవ్రంగా ఖండించిన ఆయన.. జోగి రమేష్ ఇల్లు మొత్తం చిన్నాభిన్నం అయ్యింది. స్థానిక పోలీసులు, టీడీపీ నేతలు కలిసి ప్లాన్ చేసి దాడి చేశారు. దాడి సమయంలో, పోలీసులు సమక్షంలోనే నిప్పులు పెట్టారు.జోగి రమేష్ విచారణ కోసం హాజరైన సమయంలోనే ఈ దాడి జరిగింది. స్థానిక పోలీసులు మరియు సీపీ ఫోన్ కూడా అందుకోలేదు. ఇటువంటి పరిస్థితి అంబటి రాంబాబు ఇంటి దగ్గర జరిగిన దహనకాండ సమయంలో కూడా కనిపించిందన్నారు వైఎస్ జగన్.. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు ప్రతి సమస్యను తీసుకెళ్తాం.. జోగి రమేష్‌పై ఇప్పటి వరకు 12 అక్రమ కేసులు నమోదయ్యాయి. కల్తీ మద్యం కేసులో ఆయనను జైల్లో కూడా పెట్టారు. వైఎస్ జగన్ చెప్పినట్లే, పోలీసులు మరియు వర్గాల సహకారంతో ఆయనపై రాజకీయ భయం, న్యాయ హరాస్మెంట్ కొనసాగుతోంది. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు దోషులను బోన్‌లో నిలబెడతామని హెచ్చరించారు వైఎస్ జగన్..

# నిజామాబాద్ జిల్లా వ్యవసాయం దేశానికే ఆదర్శం..

## జిల్లాలోని ప్రాజెక్టుల పూర్తికి అదనంగా నిధులు మంజూరు చేస్తా:

## బర్దిపూర్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి పాఠశాలకు 200 కోట్ల రూపాయల చొప్పున మొత్తం 600 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వీటితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. ప్రజాపాలన ప్రగతిబాట కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడంలో ప్రజలందరి సహకారం కావాలని కోరారు. ఈ వేదికగా ఇందూరు జిల్లా మహిళా సమాఖ్య (1614 స్వయం సహాయక సంఘాలు)కు 200 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీకి సంబంధించిన చెక్కును అందించారు. "నిజామాబాద్ జిల్లా వ్యవసాయానికి మారుపేరు. ఇక్కడి వ్యవసాయం దేశానికే ఆదర్శం. ఈ జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, అదనంగా నిధులు మంజూరు చేయడానికి శాయశక్తులా కృషి చేస్తా. జిల్లా అభివృద్ధికి నూటికి నూరు శాతం ప్రయత్నిస్తా" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన కార్యక్రమాలు..**

రూ. 20 కోట్లతో తెలంగాణ యూనివర్సిటీ, డిచ్‌పల్లిలో ఎస్సీ బాలురు, బాలికల హాస్టళ్ల నిర్మాణం, గిరిజన సంక్షేమ శాఖ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఇందల్‌వాయిలో సిబ్బంది నివాస గృహాలు, అదనపు సౌకర్యాల నిర్మాణానికి సంబంధించిన పనులు. రూ. 8.60 కోట్లతో తెలంగాణ యూనివర్సిటీలో బాలికల హాస్టల్ నిర్మాణం, యూనివర్సిటీలో 1.36 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణం. రూ. 43 కోట్ల అంచనా వ్యయంతో వర్సిటీ ఆడిటోరియం, పరిపాలనా భవనం, సీఎస్ఈ భవనాల విస్తరణ పనులు, రూ.18 కోట్లతో చేపట్టిన యూనివర్సిటీ సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం, రూ.200 కోట్ల మేరకు స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజ్ చెక్కుల పంపిణీ, రూ. 21 కోట్ల అంచనా వ్యయంతో నిజామాబాద్ జిల్లాలో





గాంధీనగర్ నుండి బినోలా రోడ్డు వరకు (0/0 కి.మీ నుండి 5/8 కి.మీ), పీడబ్ల్యూడీ అండ్ జేఎన్ఎన్ రోడ్డు నుండి సిరన్‌పల్లి మీదుగా నిజాంపూర్ వరకు (0/0 కి.మీ నుండి 8/2 కి.మీ) రోడ్డు రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సభలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్ తోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పరామర్శలు కాదు..బలప్రదర్శనలు

## జగన్ పర్యటనలతో సామాన్యులకు ఇక్కట్లు - మాజీ సిఎం తీరుపై మండిపడ్డ మంత్రి డోలా

**విజయవాడ,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన పరామర్శల పర్యటనలు బలప్రదర్శనలుగా మారాయని, ట్రాఫిక్ అంతరాయంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ విజయవాడ పర్యటనపై కీలక వ్యాఖ్యలు చేశారు.. జగన్ పర్యటనకు తామెప్పుడూ ఆటంకం కలిగించమని స్పష్టం చేశారు. శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వీరాంజనేయ స్వామి హాజరై మాట్లాడారు. జగన్ పర్యటన వల్ల ప్రజలకు ఇబ్బంది ఉండకూడదని మంత్రి చెప్పుకొచ్చారు. మాజీ సీఎం పర్యటన వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వంపై బురదజల్లితే చూస్తు ఊరుకోమని హెచ్చరించిన ఆయన.. జగన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించమని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఎక్కువసేపు ఆపించద్దని సీఎం చంద్రబాబు తమను ఆదేశించారని.. ప్రజల సౌఖ్యమే మనకు కావాలని చెబుతారని మంత్రి ప్రస్తావించారు. జగన్ పెళ్లిళ్లు, ఫంక్షన్ల వద్ద కూడా తమ ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాజకీయం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ తన బుద్ధి మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. 2047 నాటికి ఇండియా అభివృద్ధి చెందుతున్న దేశం నుంచి అభివృద్ధి చెందిన దేశంగా మారాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఆకాంక్షించారు. 'ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో మనం రెండో స్థానంలో ఉన్నాం. జీడీపీలో మూడో స్థానంలో చేరబోతున్నాం. మనమిత్ర, ఆదర్ సెంటర్స్, మీ సేవ వంటి టెక్నాలజీ మొత్తాన్ని మన శాఖ ద్వారా ఇంప్లిమెంటేషన్ చేస్తున్నాం. ప్రభుత్వానికి సంబంధించిన సుమారు 100 సేవలను మేము అందిస్తున్నాం. సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల నుంచి ఈ సేవలు అందిస్తున్నాం. వీటి తనిఖీల కోసం కోసం సుమారు 70 నుంచి 100 మంది సిబ్బంది కేటాయిస్తున్నాం. లోపాలు సరిదిద్ది సక్రమమైన మార్గంలో ప్రజల కోసం సరైన సేవలు అందిస్తాం. కొత్త సిబ్బందికి ఓరియెంటేషన్ ప్రోగ్రాం ద్వారా ట్రైనింగ్ ఇస్తున్నాం. క్వాలిటీ వర్క్ చేయించుకోవడానికే ఇంత మంది సిబ్బందిని కేటాయిస్తున్నాం. ప్రభుత్వం నుంచి అందే పథకాలు అందుతున్నాయో లేదో ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాం' అని మంత్రి తెలిపారు.

# టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

## శ్రీవారిని దర్శించుకున్నాక వేదాశీర్వచనం

**తిరుమల,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో బాధ్యతలనూ రవిచంద్ర నిర్వర్తించనున్నారు .



# 12న దేశవ్యాప్త కార్మిక సమ్మె

## విజయవంతానికి కృషి చేద్దామన్న దాస్యం

**హనుమకొండ,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

ఈనెల 12న జరిగే కార్మిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దామని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. కార్మిక సంఘాల ఉమ్మడి సన్నాహక సమావేశాన్ని శుక్రవారం హనుమకొండ అశోకా కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్ర భుత్వం రైతు, కార్మిక, ఉద్యోగుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కార్మికులకు, ఉద్యోగులకు పనిభారం పెంచి, వేతనాలు తగ్గించి శ్రమ దోపిడీ చేసేందుకు పెట్టుబడిదారుల కుట్రలకు కేంద్రం వత్తాసు పలుకుతూ నాలుగు లేబర్ కోడ్స్?ను తీసుకొచ్చిందని వివరించారు. రైతుల స్ఫూర్తితో కార్మికులు హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. అసంఘటిత, సంఘటిత కార్మిక సంఘాలన్ని కలిసి ఈనెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ, బీఆర్టీయూ, టీఎన్టీయూసీ, ఐఎఫ్ టీయూ, ఏఐసీటీయూ, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# హడలెత్తించిన పెద్దపులిని పట్టివేత

## మత్తు ఇంజెక్షన్ ద్వారా బోనులో పెట్టేశారు

## విశాఖకు తరలించనున్నట్లు వెల్లడి

## ఊపిరి పీల్చుకున్న పరిసర గ్రామాల ప్రజలు

**రాజమహేంద్రవరం,ఫిబ్రవరి 6(నేషనలిస్ట్ వాయిస్):**

కొన్ని రోజులుగా హడలెత్తించడంతో పాటు, కంటిమీద కునుకు లేకుండా చేసిన పెద్దపులిని ఎట్టకేలకు పట్టుకున్నారు. రాజానగరం మండలం జి.ఎర్రంపాలెం కృష్ణయ్య కాలనీ సమీప పొలాల్లో పులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులకు సమాచారం అందింది. అప్రమత్తమైన అధికారులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. పులికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి బోనులో పెట్టేశారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. హమ్మయ్య అంటూ అధికారులకు కృతజ్ఞతుల తెలిపారు. గత ఆరు రోజులుగా పులి దాడుల్లో పశువులు మృతిచెందడంతో, ప్రజల భద్రత దృష్ట్యా అటవీ శాఖ 'ఆపరేషన్ టైగర్'ని చేపట్టారు. మొత్తానికి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించి పులిని పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. నాలుగు గంటలపాటు రెస్క్యూ ఆపరేషన్ చేసి పులిని సురక్షితంగా బంధించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. మత్తు ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత పులి స్పృహ కోల్పోయిందని.. బోన్లో సురక్షితంగా బంధించి విశాఖకు తరలించినట్లు చెప్పారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌ను కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ మూర్తి నేతృత్వంలో నిర్వహించారు. అనుభవజ్ఞులైన సిబ్బంది.. పొలాలు, అటవీ ప్రాంతాలు, పశువులపై దాడులు జరిగిన ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టి పులి ఆచూకీ కనుగొన్నారు. పూణెళి నుంచి ఐదుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక నిపుణుల బృందం రాజమహేంద్రవరానికి చేరుకుని 'ఆపరేషన్ టైగర్' సక్సెస్ ఫుల్ గా పూర్తి చేశారు. 17 రోజుల తర్వాత పులిని సురక్షితంగా బంధించడంతో స్థానికులు, అధికారులంతా ఊపిరి పీల్చుకున్నారు.

# రూ.36 లక్షలతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం

## శంకుస్థాపన చేసిన

## మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

**విజయవాడ,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి 9.35 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. జి.కొండూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలో రూ.36 లక్షలతో నిర్మించనున్న గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కష్ణప్రసాదు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైలవరం నియోజకవర్గంలో పేదలకు వివిధ సంక్షేమ పథకాల నిమిత్తం రూ.429.60 కోట్లు చెల్లించినట్లు వివరించారు. అలాగే అభివృద్ధికి రూ.151.29 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. సీఎం రిలీఫ్ ఫండ్ లేదా ఎల్.ఓ.సీ ల రూపేణా 12.94 కోట్ల రూపాయలు అందించామన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా సాగుతుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో సైతం ఆపన్నులకు అండగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



# జగన్ పర్యటనలో అపశృతి-ఇద్దరు వ్యక్తులు దుర్మరణం

**విజయవాడ,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

వైకాపా అధినేత జగన్ పర్యటన సందర్భంగా అపశ్రుతి చోటు చేసుంది. మాజీ మంత్రి జోగి రమేష్‌ను పరామర్శించేందుకు తాడేపల్లి నుంచి ఇబ్రహీంపట్నం బయల్దేరారు. ఈ క్రమంలో జోగి రమేష్ ఇంటి సమీపంలో వైకాపా నేత ఒకరు మృతి చెందారు. జగన్ పర్యటన దృష్ట్యా జోగి రమేష్ ఇంటికి వెళ్తున్న వైకాపా చిల్లకల్లు గ్రామ అధ్యక్షుడు డి.రాంబాబు పల్స్ పడిపోయి కుప్పకూలారు. సమీపంలోని ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఇబ్రహీంపట్నం లో బైక్‌పై స్టంట్ చేస్తూ రోడ్డుపై బార్ గేట్‌ను ఢీకొని యువకుడు మృతి చెందాడు. మృతుడు ఇబ్రహీంపట్నం కొత్తగేట్‌కు చెందిన భార్గవ్‌గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో వైకాపా కార్యకర్తలు రెచ్చిపోయారు. జన సమీకరణతో గుంపులు గుంపులుగా రోడ్లపైకి చేరుకుని ప్రజలను అవస్థలకు గురిచేశారు. ఇబ్రహీంపట్నం రింగు, తదితర ప్రాంతాల్లో బైక్‌లతో స్టంట్‌లు చేస్తూ అలజడి సృష్టించారు. జోగి రమేశ్ సహా పలువురు వైకాపా నేతలు అక్కడే ఉన్నా వారిని నిలువరించే ప్రయత్నం చేయలేదు.పరామర్శ పేరుతో ఇద్దరి ప్రాణాలను బలి తీసుకున్నారు. మొన్న అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన జగన్.. ఇప్పుడు జోగి రమేశ్ ని పరామర్శించేందుకు విజయవాడ ఇబ్రహీంపట్నానికి చేరుకున్నారు. అయితే, ఉదయం నుంచీ జగన్ కోసం ఎదురు చూస్తూ ఓ కార్యకర్త, బైక్ స్టంట్ చేస్తూ మరో అభిమాని జగన్ యాత్రలో ప్రాణాలు కోల్పోయారు. తాడేపల్లిలోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరిన జగన్.. నాలుగు గంటలైనా ఇబ్రహీంపట్నం చేరలేదు. ఉదయం నుంచీ జగన్ కోసం పడిగాపులు కాసిన వైసీపీ కార్యకర్త రాంబాబు పల్స్ డౌన్ కావడంతో.. ఇబ్రహీంపట్నం పంచాయతీ కార్యాలయం వద్ద పడిపోయారు. వెంటనే గొల్లపూడి ఆంధ్రా హాస్పిటల్‌కు తరలించగా.. చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. అలాగే,




ఇబ్రహీంపట్నం కొత్తగేట్‌కు చెందిన భార్గవ్ అనే యువకుడు బైక్‌పై స్టంట్ చేస్తూ రోడ్డుపై బారికేట్‌ను గుద్దుకోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అతన్ని సమీపంలోని ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ కన్నుమూశాడు. భార్గవ్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు. కాగా, గతేడాది జూన్ లోనూ ఇలాంటి ఘటనే గుంటూరు జిల్లాలో చోటుచేసుకుంది. సత్తెనపల్లిలో పర్యటించిన జగన్ కారు కిందపడి సింగయ్య అనే వైసీపీ కార్యకర్త మృతిచెందాడు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జగన్ పర్యటనకు వచ్చిన ప్రతిసారీ భారీగా జనాన్ని సమీకరించి వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని ఆ పార్టీ కార్యకర్తలే చర్చించుకుంటున్నారు. మరోవైపు ట్రాఫిక్, పోలీసు ఆంక్షలు విస్మరిస్తూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెస్తున్నారంటూ ప్రజలు మండిపడుతున్నారు.

# మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ కవాడి నాగేంద్ర అరెస్ట్

## అడవిలో మాటువేసి పట్టివేత

**శ్రీసత్యసాయి,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

శ్రీ సత్యసాయి జిల్లాలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ కవాడి నాగేంద్రను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులపైనే దాడికి దిగిన అతడిని కాల్పులు జరిపి మరీ అదుపులోకి తీసుకున్నారు. 2024లో హిందూపురం చిలమత్తూరులో అత్తాకోడళ్లపై గ్యాంగ్ రేప్ కేసులో నాగేంద్ర నిందితుడిగా ఉన్నాడు. దాదాపు 40 కేసుల్లో నిందితుడిగా ఉన్న అతడు.. పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. చిలమత్తూరు అటవీ పరిసర ప్రాంతాల్లో ఉన్నట్టు తెలియడంతో.. పోలీసులు అరెస్ట్ చేయడానికి వెళ్లగా వారిపై దాడికి తెగబడ్డాడు. పోలీస్ సిబ్బందిపై నాగేంద్ర కత్తితో దాడి చేయడంతో.. రవి అనే కానిస్టేబుల్ గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే అదనపు సిబ్బందితో కలిసి సీఐ ఆంజనేయులు అక్కడకు చేరుకుని నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు ముమ్మరం చేశారు. ఆత్మరక్షణలో భాగంగా పోలీసులు.. నాగేంద్రపై కాల్పులు జరిపారు. గన్‌తో నిందితుడి కాళ్లపై షూట్ చేసి.. అతణ్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు నాగేంద్రపై ఆంధ్రా, కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో సుమారు 70 కేసులు ఉన్నాయి. కేవలం ఏపీలోనే అతనిపై 40 కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి కరుగుడట్టిన నేరస్థుడిని వెంటాడి మరీ అరెస్ట్ చేయండంతో ఈ ఆపరేషన్ చేపట్టిన పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందిస్తున్నారు. జిల్లా ఎస్పీ పర్యవేక్షలో నిందితుడిని అరెస్ట్ చేసేందుకు కొద్ది నెలలుగా పోలీసులు ప్రయత్నిస్తున్నారు. చివరకు శుక్రవారం నాడు నాగేంద్రను అరెస్ట్ చేశారు. నిందితుడిపై ఉన్న అనేక కేసుల్లో విచారణ పూర్తిచేసి, పక్కా ఆధారాలతో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు.

# నెయ్యి కల్తీపై నాలుగు నివేదికలు

## కల్తీ రిక్రూట్‌మెంటును చేసిన జగన్-హోంమత్రి అనిత ఎద్దేవా



**అమరావతి,ఫిబ్రవరి6(నేషనలిస్ట్ వాయిస్):**

రాష్ట్రంలో కల్తీ రిక్రూట్‌మెంట్ బోర్డును జగన్ స్థాపించారని హోం మంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు. కల్తీ పాలనతో మహాపాపం చేసి ఎదురుదాడి చేయడానికి సిగ్గనిపించట్లేదా అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ఒకటి కాదు రెండు కాదు నాలుగు నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. అందులో సీఎఫ్‌టీఆర్ఐ నివేదిక 2022లో వైకాపా హయాంలో వచ్చిందే అన్నారు. సీఎఫ్‌టీఆర్ఐతో పాటు ఎన్‌డీడీబీ, ఎన్‌డీఆర్ఐ, సిట్ నివేదికలు అన్నీ కల్తీని ధ్రువీకరించాయని స్పష్టం చేశారు. జంతు కొవ్వు అవశేషాలు నిర్ధారించే సామర్థ్యం తమ వద్ద లేదని మాత్రమే ఎన్‌డీఆర్ఐ చెబితే.. దానిని పట్టుకుని జంతుకొవ్వు లేదని ప్రచారం చేసుకుంటారా అని మండిపడ్డారు. లడ్డూలో కల్తీ జరగలేదనటానికి తాడేపల్లి ప్యాలెస్‌లో ముద్రించే సాక్షి కరపత్రం కాకుండా మరేదైనా నివేదిక వైకాపా వద్ద ఉందా అని ప్రశ్నించారు. టాయిలెట్ క్లీనింగ్‌కు వాడే 'లబ్సా' అనే రసాయనం వాడి మహా అపచారానికి ఒడిగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాయ్ హత్యకు ముందు ఎలాంటి మైండ్ గేమ్ ఆడారో.. కల్తీ నెయ్యి వ్యవహారంలోనూ అలాంటి మైండ్ గేమ్ ఆడుతున్నారని ధ్వజమెత్తారు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న ఇలాంటి వారిని రాజకీయాల్లో లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని హోం మంత్రి అన్నారు. ఇంత జరిగినా కనీసం పాశ్చాత్తాపం ప్రకటించడం లేదన్నారు. ఎదురుదాడితో ఏం సాధిస్తారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ వ్యవహారాన్ని తొక్కిపెట్టి, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని, ఇది క్షమించరాని మహా పాపం అని ఆమె అభివర్ణించారు. దేవుడితో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులను, అపవిత్ర ఘటనలను గుర్తుచేస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు భక్తులు తిరుమలకు రావాలంటే అనుమానించే పరిస్థితి ఏర్పడిందని, జగన్ తప్పులు చేసి తమపై ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. దుర్మార్గాలు చేసి తిరిగి ఎదురుదాడి చేస్తున్నారని, శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలు, సంప్రదాయాలపై దాడులు పరాకాష్టకు చేరాయని అనిత విమర్శించారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలి

## - డోర్ టూ డోర్ ప్రచారం లో మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ ఫిబ్రవరి 06 (నేషనలిస్ట్ వాయిస్)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచుతామని మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి మీ సమస్యల్లో మీకు అండగా ఉండే నాయకులను గెలిపించాలని వారు కూడా వార్డు అభివృద్ధికి కృషి చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ లో 3 వ వార్డులో కొండ రజిత సత్యనారాయణ ,10 వ వార్డులో సావుల మంజుల,11వ వార్డులో వూదారి వర ప్రసాద్,16 వ వార్డులో వైద్యం కిరణ్ ప్రసాద్ ,17 వ వార్డులో కేడం లింగమూర్తి,20 వార్డులో గొపగాని శోభన్ బాబు లకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పక్షాన మంత్రి పొన్నం ప్రభాకర్ డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలతో కలిసి భారీ ర్యాలీగా అడుగడుగున జన నీరాజనంతో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ప్రతి ఇంటికి వెళ్తూ మహిళలు , వృద్ధులు , పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 కి గ్యాస్, ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న వడ్లు కి రూ.500 బోనస్ , రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు ,ఇందిరమ్మ చీరలు ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

హుస్నాబాద్ లో 250 పడకల ఆసుపత్రి, పీజీ మెడికల్ కాలేజీ, శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, రోడ్ల కనెక్టివిటీ, డ్రైనేజీ నిర్మాణాలు, తాగునీటి వ్యవస్థ,ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు, కొత్త చెరువు,పల్లె చెరువు అభివృద్ధి పనులు, ఎల్లమ్మ , పోచమ్మ ఆలయాల అభివృద్ధి,అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు, జంక్షన్ ల అభివృద్ధి , బస్ స్టేషన్ అభివృద్ధి , గ్రామగ్రామాన బస్ కనెక్టివిటీ , మహిళలకు ఉపాధి కోసం సెట్విన్ ద్వారా శిక్షణ , ఇండస్ట్రియల్ పార్క్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, హుస్నాబాద్ కి చుట్టూ ఉన్న జిల్లా కేంద్రాలకు రోడ్ల అభివృద్ధి ఇలా ప్రత్యేక ప్రణాళిక ద్వారా హుస్నాబాద్ ను రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉంచుతున్నామని మున్సిపల్ ఎన్నికల్లో 20 కి 20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తనకు మరింత బలం చేకూరి అభివృద్ధి లో అగ్రగామిగా ఉంచుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మెయిన్ రోడ్డు పై ఉన్న వ్యాపారస్తుల తో మాట్లాడుతూ... వారికి శాశ్వత పరిష్కారం చూపుతున్నామని భవిష్యత్ లో వరద ముంపు లేకుండా పనులు కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.





# అంగన్వాడీలో దిద్దే అక్షరాల తోనే విద్యను ప్రారంభించాలి

### చిన్నారుల అక్షరాభ్యాసం కార్యక్రమంలో సూపర్వైజర్ స్వప్న రెడ్డి

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 06,(నేషనలిస్ట్ వాయిస్) :**

అంగన్వాడీ కేంద్రాలలో మూడేళ్లు నిండిన చిన్నారులకు దిద్దించే అక్షరాలతోనే విద్యను ప్రారంభిస్తే చిన్నారుల బౌతవ్యం బంగారు బాటలు వేసుకునేందుకు తోడ్పాటు అవుతుందని ఐసిడిఎస్ అశ్వాపురం సెక్టార్ సూపర్వైజర్ స్వప్న రెడ్డి అన్నారు. శుక్రవారం అశ్వాపురం ఐదో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో ఆమె పాల్గొని చిన్నారులకు అక్షరాలు దిద్దించారు. మూడేళ్లు నిండిన చిన్నారులను అంగన్వాడీలకు పంపించడం ద్వారా వారికి అక్షరాలతో పాటు బాల్యానికి అవసరమైన ఆటపాటలు, ఆట వస్తువుల మధ్యన బాల్యం గడుస్తోందన్నారు. తద్వారా ఐదేళ్లు నిండిన తర్వాత ఇతర పాఠశాలకు పంపిస్తే వారికి మరింత చురుకుదనం వస్తుందన్నారు. అంతేకాకుండా క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించడం ద్వారా వారికి పౌష్టిక ఆహారం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేలా కేంద్రాల నిర్వహకులు చూసుకుంటారన్నారు. మూడేళ్లు నిండిన తర్వాత అంగన్వాడీలకు కాకుండా కార్పొరేట్ వైపు మొగ్గు చూపి అధిక ఫీజులు వెచ్చించి చిన్నారులను పాఠశాలలకు పంపిస్తే వారిపై ఒత్తిడి పడే ప్రమాదం ఉందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో అంగన్వాడీలలో దొరికే సౌలభ్యత ఉండదన్నారు. అంతేకాకుండా బాల్యంలో కొన్ని రోజులు చిన్నారుల మోమున బోసి నవ్వులు ఉస్తాకరమైన ఆటలతో కొనసాగితేనే బాల్యానికి పరమార్థం ఉంటుందన్నారు. చిన్నారులు తల్లిదండ్రులు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించాలని ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వాసం రమాదేవి, ఆయా మంజుల చిన్నారుల తల్లులుపాల్గొన్నారు.



# హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని కుటుంబసభ్యుల ఆరోపణ

### న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యుల ధర్నా

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 06, (నేషనలిస్ట్ వాయిస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం... మల్లెలమడుగు గ్రామ శివారు లో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం లో మణుగూరు కి చెందిన తోకల శంకర్ అనే యువకుడు మృతి చెందాడు. కానీ తోకల శంకర్ తల్లి కుటుంబ సభ్యులు తమ కొడుకు శంకర్ రోడ్డు ప్రమాదం వల్ల మరణించలేదని తనని కీరతకంగా హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రికరించరని ఆరోపించారు. గతంలో తమ కొడుకు మీద హత్యాయత్నం జరిగిందని రెండు నెలలు గడవకముందే తమ కొడుకుని హత్య చేసి రోడ్డు ప్రమాదం గా చిత్రికరించరన్నారు. సరైన విచారణ జరిపి శంకర్ మృతికి కారకులైన వారిని శిక్షించాలని కుటుంబం సభ్యులు భద్రాచలం ఏరియా ఆసుపత్రి ముందు ధర్నా చేశారు.



# ప్రచారంతో ప్రజల మనసు గెలుచుకుంటున్న బోడ ఆంజనేయులు

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 6**

చండూరు మున్సిపాలిటీ 8వ వార్డు బీజేపీ అభ్యర్థి బోడ ఆంజనేయులు గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, బీజేపీ పార్టీ విధానాలు , అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. కేంద్రం నుంచి అధిక నిధులు తీసుకువచ్చి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఇందుకుగాను ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి

### తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 6**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ 1వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకుంటు, వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు నుంచి మహిళ వరకు అందరినీ మోసం చేసిన కాంగ్రెస్: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్, ఫిబ్రవరి 06 (నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రతి వర్గాన్ని మోసం చేస్తూనే ఉందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 13, 12, 22, 23, 25, 29, 30, 6, 7, 21, 26, 27, 28 వార్డుల్లో నిర్వహించిన విస్తృత స్థాయి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డుల ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అభివృద్ధి కేసీఆర్ హయాంలోనే: ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "గ్రామాలు, పట్టణాల్లో నేడు కనిపిస్తున్న అభివృద్ధి పనులన్నీ కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసినవే. కాంగ్రెస్, బీజేపీలు ప్రజల కోసం పైసా పని కూడా చేయలేదు. గతంలో కేసీఆర్ పాలనలో రోడ్లు, డ్రైనేజీలు, నిరంతర విద్యుత్ మరియు తాగునీరు వంటి సౌకర్యాలు మెరుగుపడ్డాయి. కానీ నేడు కాంగ్రెస్ పాలనలో రైతులకు యూరియా కూడా సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారు" అని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు ఎక్కడ? కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రశ్నిస్తున్నందుకే తనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. "మహిళలకు ఇస్తామన్న రూ. 2500, తులం బంగారం, రైతులకు బోనస్, రైతుబంధు ఏమయ్యాయి? ఫీజు రీయింబర్స్‌మెంట్లు లేక విద్యార్థులు, పెన్షన్లు పెరగక వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. ఈ వైఫల్యాలను ఎండగడితే వీణవంక జాతరలో నన్ను, నా భార్యను, నా చిన్న బిడ్డను కూడా పోలీసులు అడ్డుకోవడం అత్యంత అమానుషం" అని ధ్వజమెత్తారు. డబ్బులు వారివి.. ఓటు కారు గుర్తుకే:ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు డబ్బులు ఇస్తే తీసుకోవాలని, కానీ నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఓటు మాత్రం కారు గుర్తులికే వేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్లను గెలిపిస్తేనే ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే బలం తనకు వస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ ఇన్‌చార్జ్ పణ్యాల భూపతి రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# చిన్న శంకరంపేట వ్యాపారానికి పేద పీట

**(నేషనలిస్ట్ వాయిస్)/చిన్న శంకరంపేట ఫిబ్రవరి 6**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఇంటీరియర్ పెయింట్ డిజైనర్స్ జీవన్ నూతన ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కంచర్ల చంద్రశేఖర్ చిన్న శంకరంపేట సర్పంచ్ పెయింటింగ్ షాప్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.అభివృద్ధి చిన్న శంకరంపేట పట్టణ కేంద్రం వ్యాపారంగా అభివృద్ధి చెందిందని, భవిష్యత్తులో ఈ వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని వారు ఆశించారు .వ్యాపార సంఘంలో యువతకు సూరారం సర్పంచ్ తో పాటు చిన్న శంకరంపేట సర్పంచ్ కూడా పూర్తి మద్దతు కల్పించారు . యువత వ్యాపారంలో పెట్టుబడును బట్టి ముందుకు వ్యాపారంలో ముందుకు సాగడానికి ఇలాంటి ఆశ్రిస్లు అవసరమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూరారం సర్పంచ్ చిలుక నాగరాజ్, ఉప సర్పంచ్ రావణ బోయిన మల్లేశం యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల వేడుక..

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ,

**(నేషనలిస్ట్ వాయిస్)/చిన్న శంకరంపేట,ఫిబ్రవరి 06**

చిన్నశంకరంపేటలోని 5 అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల వేడుక , పోషణ దివస్ కార్యక్రమము మొదటి సీబీ ఈవెంట్ లో భాగంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ, ఏఎన్ఎం లు నాగలక్ష్మి ,సరిత హాజరై గర్భిణీ స్త్రీలు తీసుకోవలసినటువంటి పోషకాహారం వ్యక్తిగత పరిశుభ్రత ముర్రుపాల ప్రాముఖ్యత తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగమణి ,మాలతి, నాగరాణి, జ్యోతి ,రాణి ,ఆశా, రేణుక ,ఎల్ఎంఎస్ సి సభ్యులు తల్లులు పాల్గొన్నారు






# మైత్రీ మూవీ మేకర్స్‌తో నవీన్ పోలిశెట్టి చిత్రం

'అనగనగా ఒక రాజు' చిత్రంతో మొదటిసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పోలిశెట్టి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ విజయంతో నవీన్ పోలిశెట్టి తన కెరీర్‌లో తొలి వంద కోట్ల మైలురాయిని అందుకున్న నటుడిగా నిలిచారు. అయితే ఈ అద్భుతమైన విజయంతో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ నవీన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా తమ తదుపరి ప్రాజెక్ట్‌లో నవీన్ భాగమవుతుండడంతో ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ప్రకటిం చింది. అయితే మైత్రీ బ్యానర్‌లో రాబోతున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందని ప్రేక్షకులకు ఎదురుచూస్తున్నారు.




# అర్జున్ కూతురు హీరోయిన్‌గా సీతాపయనం

## ఈనెల 14న గ్రాండ్‌గా విడుదలకు సన్నాహాలు

యాక్షన్ కింగ్ అర్జున్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన విభిన్న కథా చిత్రం 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ద్వారా అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ వెండితెరకు కథానాయికగా పరిచయం అవుతుండటం విశేషం. నిరంజన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషించగా, అర్జున్ స్వయంగా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనున్నారు. అలాగే ఆయన మేనల్లుడు, యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా కూడా ఈ మూవీలో స్పెషల్ కామియో రోల్‌లో కనిపించబోతున్నారు. ఈ సినిమాను ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది.ప్రస్తుతం అన్ని రకాల పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పటికే పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదలైన పాటలు, ఇతర కంటెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు నచ్చే హృద్యమైన అంశాలతో పాటు, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈ చిత్రాన్ని అర్జున్ అద్భుతంగా తీర్చిదిద్దారు. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం మరియు హిందీ భాషల్లో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందింది. జి. బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించగా, ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా పదునైన డైలాగ్స్ రాశారు. యాక్షన్ కింగ్ సినిమా అంటేనే ÷ట్స్ స్పెషల్‌గా ఉంటాయి కాబట్టి, ఈ చిత్రంలోని స్టంట్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వినూత్న ప్రచార కార్యక్రమాలతో ప్రేక్షకుల్లోకి వెళ్తున్న మేకర్స్, త్వరలోనే సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 14న ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న 'సీతా పయనం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.

# సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో రాకాస

టాలీవుడ్ యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాకాస' ఇప్పుడు సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'మ్యాడ్' సినిమాతో యువ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించిన సంగీత్ శోభన్ ఈసారి ఫాంటసీ,హారర్ జానర్‌లో కొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రంలో 'ఆయ్' మూవీ ఫేమ్ నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా, దర్శకురాలు మానస శర్మ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో, ఆమె నిర్మాణంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. యువతరానికి దగ్గరగా ఉండే కథలు, కొత్త కాన్సెప్ట్‌కి ప్రాధాన్యం ఇస్తూ నిహారిక నిర్మాణంలో వస్తున్న ప్రతి చిత్రం ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటోంది. ఇటీవల విడుదలైన 'రాకాస' టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫాంటసీ ఎలిమెంట్స్, హారర్ బ్యాక్‌డ్రాప్, కామెడీ టచ్ అన్నీ కలగలిపి వినోదభరితంగా టీజర్ ఉండటంతో సినిమాపై బజ్ ఒక్కసారిగా పెరిగింది. సోషల్ మీడియాలో కూడా ఈ టీజర్‌కు మంచి స్పందన లభించింది. అప్పటి నుంచి సినిమా రిలీజ్ ఎప్పుడన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'రాకాస' చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న సమ్మర్ కానుకగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పెషల్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. సమ్మర్ హాలిడే సీజన్‌ను టా÷–గ్గ్÷ట్ చేస్తూ వస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతను కూడా ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫాంటసీ, హారర్, హిలేరియస్ కామెడీ అంశాలతో ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం సంగీత్ శోభన్ కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందా అనే ఆసక్తి నెలకొంది. విభిన్న జానర్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో తెలుసుకోవాలంటే ఏప్రిల్ వరకు వేచి చూడాల్సిందే.









# మాదక ద్రవ్యాల ప్రభావంతో.. అల్లుకున్న యుఫోరియా

ఎన్నో విజయవంతమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గుణశేఖర్.. . కానీ, కొన్నేళ్లుగా ఆయన సినిమాలేవీ ఆశించిన స్థాయిలో అలరించలేకపోయాయి. ఈ నేపథ్యంలోనే ఈసారి విజయమే లక్ష్యంగా యువతరాన్ని దృష్టిలో పెట్టుకుని తీసిన చిత్రం 'యుఫోరియా' శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చైత్ర (సారా అర్జున్) ఓ పెద్దింటి అమ్మాయి. చదువులో టాపర్. ఐఏఎస్ అవ్వాలన్నది తన లక్ష్యం. దాని కోసమే పట్టుదలగా పరీక్షలకు సిద్ధమవుతుంటుంది. ఓరోజు తన మిత్రురాలు ఓ పబ్ పార్టీకి పిలవడంతో అమ్మానాన్న అనుమతితో ఆ పార్టీకి వెళ్తుంది. అక్కడే వికాశ్ (విఘ్నేశ్ గవిరెడ్డి)తో పాటు అతని మిత్ర బృందం పరిచయమవుతుంది. చైత్ర అందచందాలు చూసి ఆకర్షితుడైన వికాశ్.. ఆమెపై కన్నేస్తాడు. తను తిరిగి వెళ్తున్న సమయంలో కారులో సరదాగా బయటకు వెళ్దామని ఆఫర్ చేస్తాడు. అయితే వికాశ్‌పై స్నేహభావంతో అతని కారెక్కిన చైత్రకు చేదు అనుభవం ఎదురవుతుంది. డ్రగ్స్ మత్తులో ఉన్న వికాశ్‌తో పాటు అతని మరో నలుగురు మిత్రులు ఆమెపై దారుణ రీతిలో అత్యాచారానికి పాల్పడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ రేప్ కేసును సిటీ కమిషనర్ జయదేవ్ (గౌతమ్ మేనన్) ఎలా ఛేదించారు? పేరు మోసిన రాజకీయ నేతలు, వ్యాపారవేత్తల పిల్లలు నిందితులుగా ఉన్న ఈ కేసును పరిష్కరించే క్రమంలో ఎదురైన సవాళ్లేంటి? ఈ కథ లో వింధ్య వేములపల్లి (భూమిక) పాత్రకి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఆమె 'నేను నేరం చేశాను.. శిక్ష విధించండి' అంటూ' హైకోర్టు మెట్లు ఎక్కడానికి వెనకున్న కారణమేంటి? కమిషనర్ జయదేవ్ ప్రారంభించిన 'ఆపరేషన్ యుఫోరియా' లక్ష్యం ఏంటి? అన్నది మిగిలిన కథ. యువతరం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఏమవుతుంది.. ఆ మత్తులో విచక్షణ కోల్పోయి చేసే తప్పులకు పిల్లల జీవితాలతో పాటు కన్నవాళ్ల జీవితాలు ఎలా తలకిందుల య్యాయి? అనేది ఈ చిత్ర సారాంశం. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన జూబ్లీహిల్స్ పబ్ అత్యాచార ఘటనతో పాటు మరికొన్ని కీలక సంఘటనల్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ కథను అల్లుకున్నట్లు అర్థమవుతోంది. నిజానికి ఈ చిత్ర ట్రైలర్‌తోనే సినిమా కథేంటి? అదెలా సాగనుందన్నది ముందే క్లారిటీగా చెప్పేశారు దర్శకుడు గుణశేఖర్. కాకపోతే దీన్ని ఆయన తెరపై ఏ కోణంలో ఆవిష్కరించారు? దీనిపై ఎంత లోతుగా చర్చించారన్నది అందరిలోనూ ఆసక్తిరేకెత్తించింది. అత్యాచార ఘటనకు సంబంధించిన వార్తల్ని అన్నింటిని ఓ దగ్గర పోగేసి తీసిన సినిమా ఇది. దీంతో ఆసక్తికర డ్రామాగా సాగాల్సిన మూవీ ఒక డాక్యుమెంటరీలా అనిపిస్తుంది.చైత్ర అత్యాచార ఘటన కేసు ఇన్వెస్టిగేషన్ మొదలయ్యాకే కథలో కాస్త సంఘర్షణ కనిపిస్తుంది. ఈ కేసులోని నిందితులతో కమిషనర్ జయదేవ్ వ్యవహరించే తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఇలాంటి అత్యాచార కేసుల్లో సాక్ష్యాల సేకరణ ఎలా ఉంటుందన్నది కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ క్రమంలో వచ్చే కొన్ని సన్నివేశాలు సున్నిత మనస్కులకు ఇబ్బందికరంగా అనిపించొచ్చు. అత్యాచార కేసులో జీవిత ఖైదు పడిన వికాశ్ గ్యాంగ్‌కు జైల్లో ఎదురైన అనుభవాలేంటి? కొడుకు చేసిన తప్పునకు ఓ తల్లిగా భూమిక సమాజం నుంచి ఎలాంటి అవమానాల్ని ఎదుర్కొంది? ఆమె తనపై తాను కేసు వేసుకుని కోర్టు మెట్లు ఎక్కడానికి కారణమేంటి? సమాజంలోని మాదక ద్రవ్యాల ముఠాల్ని ఏరిపారేసేందుకు కమిషనర్ జయదేవ్ చేపట్టిన ఆపరేషన్ యుఫోరియా ఏమైంది? అన్నది ద్వితీయార్ధానికి కీలకాంశాలు. ఆసక్తికరంగా సాగాల్సిన సెకండాఫ్ ఇన్ని పాయింట్ల మధ్య గాడి తప్పిన అనుభూతి కలుగుతుంది. తప్పు చేసిన కొడుక్కి సెకండ్ ఛాన్స్ ఇచ్చి.. అతన్ని మళ్లీ దారిలో పెట్టాలనుకునే తల్లి ఆలోచన మెచ్చుకోదగ్గదే అయినప్పటికీ ఆ ప్రయాణాన్ని కన్విన్సింగ్‌గా చూపించలేకపోయారు. పతాక ఘట్టాలు అందర్నీ ఆలోచింపజేసేలా.. మనసుల్ని కదిలించేలా ఉంటాయి.




# ఓటిటిలోకి అవార్డు ఫిలిమ్ సబర్ బోండా

'సన్‌డ్యాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్' (యూఎస్) లో ప్రదర్శితమై, విజేతగా నిలిచిన చిత్రం 'సబర్ బొండా'. ఈ అవార్డు సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చింది. 'నెట్‌ఫ్లిక్స్' ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఆ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమైన తొలి మరాఠీ సినిమా కూడా ఇదే కావడం విశేషం. 'క్యాక్టస్ పియర్స్' టైటిల్‌తో మరాఠీలో రూపొందగా.. సన్‌డ్యాన్స్ చిత్రోత్సవంలో 'సబర్ బొండా' పేరుతో ప్రదర్శించారు.ఈ సినిమాని భూషణ్ మనోజ్, సురాజ్ సుమన్ ప్రధాన పాత్రల్లో రోహన్ పరశురామ్ తెరకెక్కించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు స్వలింగ సంపర్కుల కథగా ఈ సినిమా రూపొందింది. తండ్రీకొడుకుల సెంటిమెంట్‌కూ ఇందులో ప్రాధాన్యం ఉంది. గతేడాది జనవరిలో అవార్డు దక్కించుకున్న ఈ సినిమాని 'గోథెన్‌బర్గ్ ఫిల్మ్ ఫెస్టివల్'లోనూ ప్రదర్శించారు. సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైంది. టాలీవుడ్ హీరో రానాకు చెందిన 'స్పిరిట్ మీడియా' సంస్థ డిస్ట్రిబ్యూట్ చేయడం విశేషం.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656